SURYA
www.Surya.news

సంపుటి : 18 | సంచిక : 15 | విజయవాడ | మంగళవారం 15 ఏప్రిల్ 2025 | పేజీలు : 8 | వెల : రూ.5/-

## ఆ నాలుగు కోట్లు నేనెందుకు తీసుకున్నానంటే..?!



సూర్య ప్రతినిధి, చండీగఢ్ : మాజీ రెజ్లర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే వినేశ్ ఫోగట్‌కు హర్యానా ప్రభుత్వం గతేడాది ఒలింపిక్స్‌లో పాల్గొన్నందుకు నాలుగు కోట్ల రూపాయల ప్రైజ్‌మనీని ప్రకటించింది. ప్రభుత్వం ఇస్తున్న ఆ డబ్బును తీసుకుంటున్నందుకు సోషల్ మీడియాలో ట్రోల్స్ మొదలయ్యాయి. వీటిపై తాజాగా వినేశ్ స్పందించారు. 'ట్వీట్‌కు 2 రూపాయలకు ఆశపడిన కొందరు పనిగట్టుకుని మరీ నన్ను ట్రోల్ చేస్తున్నారు.

2 లో..

## రాజకీయాల్లోకి ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా



సూర్య ప్రతినిధి, న్యూఢిల్లీ : ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్‌నేత ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నట్లు వెల్లడించారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలోనే ఆయన పొలిటికల్ ఎంట్రీ ఉండనున్నట్లు ఊహాగానాలు ఊపందుకన్నాయి. అయితే తాను లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనని, భవిష్యత్తులో పోటీ చేసే అవకాశం ఉందని రాబర్ట్ స్పష్టం చేశారు. తాజాగా ఆయన సోమవారం మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజకీయాల్లో రానున్నట్లు వెల్లడించారు.

2 లో..

# దళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే



## ఎస్సీల ఆదాయం పెంచేదిశగా ప్రత్యేక చర్యలు

- అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు
- అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక
- రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మెరుగైన భోజనం
- పొన్నెకల్లులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు

2 లో



సూర్య ప్రతినిధి, గుంటూరు :

అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేడ్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేడ్కర్ పొందుపరిచారు.

## అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి

- పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన రేవంత్ రెడ్డి



సూర్య ప్రతినిధి, హైదరాబాద్ : భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ట్యాంక్ బండ్ వద్ద ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు.

2 లో..




## రేషన్ డీలర్‌షిప్‌ల ఏకపక్ష రద్దు చెల్లదు

- హైకోర్టు కీలక తీర్పు

సూర్య ప్రతినిధి, అమరావతి : రేషన్ షాపుల డీలర్‌షిప్‌లను ఏకపక్షంగా రద్దు చేయ డానికి వీల్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. డీలర్‌షిప్‌ల రద్దు వల్ల డీలర్లు ప్రతికూల ప్రభావాలను ఎదుర్కొంటారని హెచ్చరించింది. ఆరోపణలు వస్తే తగిన విచారణ చేశాకే రద్దు విషయంలో నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ప్రభుత్వ ఉద్యోగిపై ఆరోపణలు వస్తే ఏ విధమైన విచారణ చేస్తారో, డీలర్‌షిప్‌లపై ఆరోపణల విషయంలో కూడా విచారణ జరగాలంది.

- మిగతా 2లో..

## అంబేడ్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది

- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- మేం రక్షణకు పాటు పడుతుంటే... వారు ధ్వంసం చేస్తున్నారు
- హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ




సూర్య ప్రతినిధి, చండీఘడ్ : అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోడీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోడీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు.

- మిగతా 2లో..



## రష్యాలో పర్యటించనున్న ఇరాన్ విదేశాంగ మంత్రి



సూర్య ప్రతినిధి, దుబాయ్ : ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి ఈవారంలో రష్యాను సందర్శించనున్నట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి సోమవారం ప్రకటించారు. ఒమన్‌లో అమెరికా, ఇరాన్‌ల మధ్య తాజాగా జరుగుతున్న అణుచర్చలపై రష్యాతో సంప్రదింపులు జరపనున్నట్లు తెలిపారు. ఈ వారం చివరలో అబ్బాస్ అరాగ్చి రష్యా వెళ్లనున్నారని అన్నారు. ఈ పర్యటన ముందుగానే ప్రణాళిక చేయబడింది, కానీ అమెరికాతో చర్చలకు సంబంధించి సంప్రదింపులు ఉంటాయని అన్నారు. ఇరాన్‌లో వారం శుక్రవారంతో ముగియనుంది.

2 లో..

## తిరుమల గోశాలలో గోదాణా కాంట్రాక్టర్ వద్ద రూ.78 లక్షల కమిషన్ నొక్కేశారు

- టీటీడీ ఈఓ శ్యామలారావు



సూర్య ప్రతినిధి, తిరుపతి : గత ప్రభుత్వ హయాంలో తిరుమల గోశాలలో గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారని టీటీడీ ఈఓ శ్యామలారావు సంచలన ఆరోపణ చేశారు. సోమవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈఓ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు.

- మిగతా 2లో..

## రైతుకు కష్టం..నష్టం కలిగితే సహించేది లేదు

- నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తాం
- చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తాం
- అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్లతో సేకరిస్తాం
- రైతుకు భరోసా కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు
- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్



సూర్య ప్రతినిధి, ఎన్‌టీఆర్ జిల్లా : రైతుకు కష్టం.. నష్టం కలిగితే సహించేది లేదని.. నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్.. కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణప్రసాద్‌తో కలిసి గొల్లపూడి మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.

- మిగతా 2లో..



## దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి అంబ్కేదర్

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

సూర్య ప్రతినిధి, అమరావతి :

దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తాడేపల్లిలో తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆమె ఘన నివాళులర్పించారు.

- మిగతా 2లో..

## మొదటి దశలో భూముల వినియోగంపై శ్వేతపత్రం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల




సూర్య ప్రతినిధి, అమరావతి : రాజధాని అమరావతి మొదటి దశలో సమీకరించిన 34 వేల ఎకరాల్లో ఏ సంస్థలకు ఎంత భూమి కేటాయించారు, ఏ ప్రాతిపదికన భూములు ఇచ్చారు అనే వివరాలతో కూడిన శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. రాజధాని రెండో దశలో భూ సమీకరణలో భాగంగా 44 వేల ఎకరాల్లో తీసుకోనుండటంపై సోమవారం విడుదల చేసిన ప్రకటనలో అసంతృప్తి వ్యక్తం చేశారు.

2 లో..

## తిరుమలేశుని సేవలో 'అన్నా కొణిదల'

- నిత్యాన్నదానికి రూ.17 లక్షలు విరాళం



సూర్య ప్రతినిధి, తిరుమల : తిరుమల శ్రీవారిని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సతీమణి అన్నా కొణిదల దర్శించుకున్నారు. సోమవారం వేకువజామున వైకుంఠ క్యూ కాంప్లెక్స్ ద్వారా శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో అన్నా కొణిదలకు వేద పండితులు వేదాశీర్వచనం అందించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీవారి దర్శనానంతరం తరిగొండ వెంగమాంబ నిత్యాన్నదాన సత్రాన్ని ఆమె సందర్శించారు. తన కుమారుడు కొణిదల మార్క్ శంకర్ పేరిట రూ. 17 లక్షల విరాళాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు అందించారు. అనంతరం నిత్యాన్నదాన సత్రంలో శ్రీవారి యాత్రికులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం వారితో కలసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.

## ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఎబి వెంకటేశ్వరరావు రాజకీయ ఆరంగేట్రం..?

- తనదైన శైలిలో జగన్ పై కోడి కత్తి సంఘటనను తెరపైకి
- ఏ పార్టీలోకి వెళ్ళబోతున్నారు
- జగన్ అక్రమ ఆర్థిక సామ్రాజ్యం అస్త్రాలు సిద్దం చేసుకున్న వెంకటేశ్వరరావు
- జగన్ పై ఏబీ అస్త్రం వెనుక అగ్రనేతలేనా...

సూర్య ప్రతినిధి, అమరావతి :

ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఎబి వెంకటేశ్వరరావు రాజకీయ ఆరంగేట్రం చేయడానికి తనదైన శైలిలో ఏకంగా కోడి కత్తి శ్రీను వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి తాను రాజకీయ ఆరంగేట్రం చేస్తున్నట్టు మరీ చెప్పకనే ప్రకటించారు. అయితే ఆయన ఏ పార్టీ నుంచి రాజకీయ ఆరంగేట్రం చేస్తారనేది సస్పెన్షన్.

2 పేజీలో..



## దేశ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన కృషి చిరస్మరణీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందని అన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా పేరొందారన్నారు. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా అంబేద్కర్ విధులు నిర్వర్తించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అంబేద్కర్ చిన్నతంలోనే అంటరానితనానికి గురయ్యారన్నారు. ఆనాడే ఆయన అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు. అంటరాని కులాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలపడితేనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వాధించిన మహనీయుడు అంబేద్కర్ అని మంత్రి తెలిపారు. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు ఉండాలని భావించిన తొలి వ్యక్తి అంబేద్కరన్నారు. అంబేద్కర్ ముందు చూపు వల్లే నేడు అణగారిన వర్గాలు గౌరవ ప్రదమైన జీవనం సాగిస్తున్నాయన్నారు. అంబేద్కర్ జీవితం ఉద్యమాలకు, సాంఘిక సంస్కరణలకు ఊపిరిపోసిందన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను గుర్తిస్తూ...1990లో అప్పటి భారత ప్రభుత్వం దేశ అత్యున్నత అవార్డు భారత రత్నను ప్రకటించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. 1891 ఏప్రిల్ 14న జన్మించిన అంబేద్కర్ 1956 డిసెంబరు 6న కన్నుమూశారన్నారు. అంబేద్కర్ సేవలు, పట్టుదల, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ రచన కారణంగానే భారతదేశం సురక్షితమైన పాలకుల చేతిలో ఉందన్నారు. నిరంకుశ పాలకుల కోరలను ఓటు అనే వజ్రాయుధంతో పీకే శక్తిని ప్రజలకు అంబేద్కర్ ఇచ్చారన్నారు. అంబేద్కర్ బాటలో నడుస్తున్న సీఎం చంద్రబాబునాయుడు... సంక్షేమ ఫలాలు అర్హులకు అందాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల అభ్యున్నతికి, పీ-4కు శ్రీకారం చుట్టారని మంత్రి సవిత కొనియాడారు.

# అంబేద్కర్‌ను కాంగ్రెస్ అడుగడుగునా అవమానించింది

మొదటి పేజీ తరువాయి

అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు.

వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు- వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## దళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే

మొదటి పేజీ తరువాయి

దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు. అంత కుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటుంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు- భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం



పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరఫున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు. ఎన్నికలలో నిలబెట్టిన వారిలో 94 శాతం మంది గెలిపించారు.. పేదలకు అండగా ఉంటాను, సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పాను.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నాం.. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటు-ందన్నారు. అలాగే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది.. ఎన్టీఆర్ కు అంబేద్కర్ అంటే అమితమైన గౌరవం ఉండేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చారు అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నేను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒక కుటుంబాన్ని కలిశాను.. చిన్న రేకుల ఇంట్లో ఉంటు-న్నారు.. ఒకతను కార్పెంటర్, మరొకరు మెకానిక్ గా పని చేస్తున్నారు.. ఆ ఇంట్లో 10 మంది ఉన్నారు.. క్షేత్రస్థాయిలో చూస్తేనే వాస్తవ పరిస్థితి అర్థమవుతుంది.. అందులో నుంచి పుట్టిన ఆలోచనే పీ-4 కార్యక్రమం అన్నారు. ఇక, ప్రతినెలా మీటింగులు పెట్టాం.. గ్రామంలో ఎక్కడా దళితులపై దాడులు జరగకూడదని ఆదేశించాను.. ఇప్పుడు ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రావడం లేదు.. భవిష్యత్తులో ఎస్సీల పిల్లలందరూ చదువుకునేలా చూస్తాం.. రత్నలత తండ్రి ఎంత ఆనందంగా ఉన్నారో చూశాం.. కూతురు విదేశంలో ఉద్యోగం చేస్తున్నదుకు సంతోషంగా ఉందన్నారని చంద్రబాబు తెలిపారు.

## ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఎబి వెంకటేశ్వరరావు రాజకీయ ఆరంగేట్రం..?

జగన్ అక్రమ ఆర్థిక సామ్రాజ్యం అస్త్రాలు సిద్దం చేసుకుని వెంకటేశ్వరరావు జగన్ పాలనలో అనుభవించిన క్షోభను గుర్తుచేసుకుంటూ ప్రత్యక్ష రాజకీయాలలోని రావడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. జగన్ పై ఏబీ అస్త్రం వెనుక అగ్రనేతలెవరనేది అంతుపట్టడం లేదు. పలువురు సీనియర్ ఐఏఎస్, మాజీ లను, సెంటర్ ఐపీఎస్ మాజీలను కలుపుకొని కూటమి రాజకీయ పార్టీలలో ఏ రాజకీయ పార్టీలోకి వెళతారో కూడా బయటపడి చెప్పడం లేదు. ఇది ఇలా ఉండగా రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకుని వైసీపీ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వ్యూహాలు అమలు చేస్తున్నారనేది జగమెరిగిన సత్యం. అటు జగన్ సైతం కూటమి పైన దూకుడు పెంచి ఇక పోరాటమే సిద్ధమంటూ ప్రజలలోనికి, క్యాడర్ కు సంకేతాలు పంపుతున్నారు. ఇదే సమయంలో జగన్ పైన పోరాటానికి ఎబి వేంకటేశ్వరరావు రంగంలో దిగినట్లే. రాజకీయాల్లోకి వస్తున్నానని ప్రకటిస్తూనే జగనే తన టార్గెట్ అని ఏ పార్టీలో చేరడంపై స్పష్టత ఇవ్వలేదు. అయితే, జగన్ పాలనలో ఆయన అనేక ఒడిదొడుకులు ఎదుర్కొని న్యాయస్థానాలద్వారా పోస్టింగ్ పొంది కేవలం రిటైర్డ్ మెంట్ ఒకరోజు మునుపే జగన్ ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చి పొమ్మనలేక పొగబెట్టింది. ఆనాడు టీడీపీ ప్రభుత్వానికి 2014 నుంచి 2019 వరకు సేవలందించి ప్రభుత్వాన్ని కాపాడడంలో కీలక పాత్ర వహించి చివరికి జగన్ పాలనలో 2024 వరకు పోస్టింగ్ లేక హైకోర్టు, సుప్రీం కోర్టుల, క్యాట్, యూపీపీఎస్.సి ల చుట్టూ ప్రదక్షిణాలు చేసి చివరికి ఆర్థికంగా, మానసికంగా తీవ్రంగా నష్టపోయి సమాజంలో చులకన కూడా కాక తప్పలేదు అన్ని అవమానాలు భరించినా కూటమి ప్రభుత్వం కేవలం ప్రాధాన్యత లేని నామినేటెడ్ పోస్టును ఇవ్వడంతో ఎబి మరియు ఆ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులను తీవ్ర అసంతృప్తి గురుచేసింది. దీంతో ఎబి వద్దనుకొని రాజకీయాల్లోకి రావటం వెనుక కారణాలు అనేకం. ఇక ఎబి చేసేది ఏమి లేక రాజకీయంగా ఆరంగేట్రం చేయడం గత ప్రభుత్వం పై ఉన్న కక్ష తో జగన్ అక్రమ ఆర్థిక సామ్రాజ్యం సండూర్ పవర్‌తో మొదలై ఇప్పుడు లక్షల కోట్లలోనే విలువలుంటాయని ఎబి వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఆ కంపెనీలోకి ఖాతాలోకి విదేశాల నుంచి నగదు చేరిందని.. అదంతా ప్రజల డబ్బేనన్నారు. దోచుకున్న సొమ్మును చట్టపరంగా కక్కిస్తామన్నారు. జగన్ బాధితులకు ఎవరైనా 7816020048 వాట్సాప్ నంబర్ ద్వారా సమాచారం ఇవ్వొచ్చన్నారు. అయితే, టీడీపీ కాదని.. ఇప్పుడు రాజకీయంగా తాను ఏ పార్టీలో చేరాలా.. కొత్త పార్టీ పెట్టాలా అనేది నిర్ణయించలేదని చెప్పటం ఆసక్తి కరంగా మారింది. కూటమిగా ఏర్పడి జగన్ పైన మూడు పార్టీలు విజయం సాధించాయి. ఇప్పుడు ఏబీ రాజకీయ లక్ష్యం జగన్ అయినప్పుడు.. ఏం చేయబోతున్నారనేది అందరిలో మిలియన్ డాలర్ల ప్రశ్న. గతంలో ఏపీలో ఐఏఎస్, ఐపీఎస్ లు పెట్టిన పార్టీల గురించి విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. మరి.. ఏబీ నిజంగా పార్టీ ప్రకటిస్తారా.. లేక, కూటమి పార్టీల్లో చేరుతారా అనేది ఆసక్తి కరంగా మారుతోంది. అవసరం అనుకుంటే మేధావర్గ రాజకీయ నేతల సహకారం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

**జగన్ హయాంలో ఎబి మానసిక క్షోభ :**

ఏబీ వెంకటేశ్వర రావు సీనియర్ ఐపీఎస్ అధికారిగా పదవీ విరమణ చేసారు. జగన్ హయాంలో పోస్టింగ్ లేకుండా విధులకు దూరంగా ఉంటూ మానసిక క్షోభ అనుభవించారు. వైసీపీ హయాంలో నాలుగేళ్ల పాటు సస్పెన్షన్ లో ఉన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆ సస్పెన్షన్ కాలాన్ని క్రమబద్ధీకరించారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఆయనకు నామినేటెడ్ పదవి కట్టబెట్టింది. అయినా ఎబి జగన్ ను ఏదో విధంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతోనే జగన్ కు అల్టిమేటం ఇచ్చారు. ఏబీకి ఇచ్చిన పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడమే కాకుండా ఎబి కూడా అయిష్టంగా ఆ పదవి సరి కాదనే అభిప్రాయంతో ఛార్జి తీసుకోలేదు. ఇప్పటి వరకు ఆయన తనకు కేటా యించిన పదవి బాధ్యతలు స్వీకరించలేదు. టీడీపీ అధినాయకత్వం నిర్ణయం పైన కేడర్ సైతం ఏబీ విషయంలో ఇచ్చిన పదవి పైన విభేదించింది. అయితే జగన్ అక్రమాలను మాత్రం కచ్చితంగా బయటకు తెస్తానని పేర్కొన్నారు. తాజా గా ఎబి రాజకీయ ఆరంగేట్రం పై ప్రకటించడంతో వైసిపి శ్రేణులు ఢీలా పడగా, కూటమి నేతలు సైతం ఎబి ఎటువైపు పయనిస్తాడోనని అనుమానాలు వ్యకం చేస్తున్నారు.

**కోడి కత్తి శ్రీను ను ఎబి కలవడం తీవ్ర సంచలనం**

కోడి కత్తి శ్రీను చేసిన పొరపాటుతో మూడు రేట్లకు మించిన శిక్ష అతడు అనుభవించాడని ఏబీ విచారం వ్యక్తం చేశారు. ఈ కేసులో బెయిల్‌పై అతడు ఉపాధి కోసం ఏ పనికి వెళ్లలేని పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. దీంతో ఆ కుర్రాడి భవిష్యత్తు నాశనం అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయినా జాలి లేకుండా ఈ కేసులో ఇంకా కేసులు వేస్తున్నారంటూ వైఎస్ జగన్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ముమ్మిడివరంలో కోడి కత్తి శ్రీనుతోపాటు అతడి కుటుంబ సభ్యులను ఏబీ పరామర్శించి కోడి కత్తి శ్రీనును ఆయన పలు విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏబీ విలేకర్లతో మాట్లాడుతూ.. వైఎస్ జగన్ బాధితులకు న్యాయం చేయడానికి తన పోరాటం మొదలైందన్నారు.

# రైతుకు కష్టం..నష్టం కలిగితే సహించేది లేదు

రాయనపాడు, పైడూరుపాడులో పర్యటించి, రైతుల ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రివర్యులు కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. ఎన్‌టీఆర్ జిల్లాకు సంబంధించి బుడమేరు వరదల కారణంగా నష్టపోయిన రైతులకు సంబంధించి దాళ్వా పంట ఆలస్యమైనందున ఈ-పంటలో నమోదైన ఖరీఫ్‌ని రబీలోకి వచ్చేలా వెసులుబాటు కల్పించాలని శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారని.. ఈ మేరకు వెంటనే అధికారులను అప్రమత్తం చేసి ఆ మేరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు.ఆర్ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చుని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు.

**కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది:**

**శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్**

రబీ కొనుగోళ్లు ప్రారంభమైనా అకాల వర్షాల వల్ల రైతులు కొంత ఇబ్బందికర పరిస్థితుల్లో తడిస్తే ధాన్యం పాడవుతుందనే ఉద్దేశంతో త్వరత్వరగా మిల్లులకు పంపించాలనుకోవడం.. దాన్ని ఆసరాగా చేసుకొని కొందరు మిల్లర్లు రైతులను ఇబ్బందిపెడుతున్నారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అన్నారు. ఈ నేపథ్యంలోనే మంత్రివర్యులు క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, బుడమేరు వల్ల నష్టం వాటిల్లినా ఈసారి చాలా ఎక్కువ దిగుబడి వచ్చిందని, ప్రకృతి సహకరించిందని పేర్కొన్నారు. ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేయడం జరుగుతుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని శాసనసభ్యులు స్పష్టం చేశారు. పర్యటనలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ నాలుగు కోట్లు నేనెందుకు తీసుకున్నానంటే..?!

సోషల్ మీడియాలో నాపై విషం చిమ్ముతున్న వాళ్లకు నేను చెప్పేది ఒక్కటే. నేను ఎవరి వద్ద పైసా ఆశించను. సాఫ్ట్ డ్రింక్స్ నుంచి ఆన్‌లైన్ గేమింగ్ వంటి ప్రకటనల్లో నటిస్తే భారీగా డబ్బులు ఇస్తామని యాడ్స్ ఏజెన్సీలు నన్ను సంప్రదించాయి. కానీ నాకంటూ కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయి. నేను కొన్ని విలువలకు కట్టుబడి ఉన్నాను. డబ్బులు వస్తున్నాయని చెప్పి.. ప్రజలకు, సమాజానికి హాని చేసే పనులు చేయను. ఇప్పటివరకూ నేను సాధించిన విజయాలు నా కష్టార్జితం. నిజాయితీగా ఉండడంతోపాటు నా ఆత్మీయుల ఆశీర్వాదం వల్లనే ఈస్థాయికి చేరుకున్నాను. అందుకు నేను చాలా గర్వపడతా. హర్యానా బిజెపి ప్రభుత్వం నుంచి నేను ఎలాంటి రివార్డు కోరలేదు. కానీ, ఒలింపిక్స్‌లో రజతం గెలుపొందిన అథ్లెట్లను గౌరవించినట్టే నాకు నగదు బహుమతిగా రూ. 4 కోట్లు ఇవ్వాలని సర్కార్ భావించింది. కానీ, ప్రభుత్వం ఇచ్చిన రూ. 4 కోట్లతో రాష్ట్రంలో ప్రపంచ స్థాయి స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తాను. అందులో క్రీడలపై ఆసక్తి కలిగిన యువతకు శిక్షణ ఇప్పిస్తాను' అని వినేశ్ అన్నారు.

## రాజకీయాల్లోకి ప్రియాంక భర్త రాబర్ట్ వాద్రా

ఈ సందర్భంగా ఆయన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'గాంధీ కుటుంబంలో సభ్యుడిని కాబట్టే.. నాకు రాజకీయాలతో అనుబంధం ఉంది. కానీ గత కొన్ని సంవత్సరాలుగా చాలా పార్టీలు నా పేరును ఉపయోగించుకున్నాయి. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ వారు నా పేరును ప్రస్తావిస్తారు. నన్ను రాజకీయాల్లోకి లాగుతారు. రాజకీయ వేట ప్రతీకార చర్యగా భావించబడుతుందని ఆయన అన్నారు. నా భార్య ప్రియాంక, బావమరిది రాహుల్ గాంధీల నుంచి నేను నేర్చుకోవాలనుకుంటున్నాను. వారు పార్లమెంటు చర్చల్లో యాక్టివ్‌గా పాల్గొంటున్నారు. పార్లమెంటుకు ప్రియాంక వెళ్లాలని నేను ఎప్పుడూ చెబుతుంటాను. ప్రియాంక బాగా కష్టపడుతుంది. ప్రియాంక, రాహుల్.. వారి కుటుంబం నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. నా కుటుంబ సభ్యులు ఆశీర్వాదం.. కాంగ్రెస్ పార్టీ నేను రాజకీయాల్లోకి రావాలని భావిస్తే.. కచ్చితంగా నేను ముందడుగు వేస్తాను. రాజకీయాల్లోకి వస్తాను. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో.. ఏ మార్పు అవసరమో నాకు బాగా అర్థమైందని వారికి తెలుసు అని ఆయన అన్నారు. నీరవ్ మోడీ వంటి ఆర్థిక మోసగాళ్లను దేశానికి రప్పించి.. తీసుకున్న డబ్బును తిరిగి రప్పించడం ముఖ్యం. ప్రభుత్వం ఆవిధమైన చర్యలు తీసుకోవాలి అని వాద్రా ఇంటర్వ్యూలో అన్నారు.

## రేషన్ డీలర్‌షిప్‌ల ఏకపక్ష రద్దు చెల్లదు

### హైకోర్టు కీలక తీర్పు

డీలర్ల వాదనలు వినాలని, డీలర్‌తో పాటు ఒకవేళ సాక్షులు ఉంటే వారి వాంగ్మూలాలను కూడా నమోదు చేయాలని చెప్పింది. కార్డుదారులు లేదా ఇతరులు ఫిర్యాదు చేస్తే డీలర్ సమక్షంలో విచారణ చేయాలంది. ఆ వ్యక్తులకు క్రాస్ ఎగ్జామినేషన్ చేసే అవకాశం కూడా ఇవ్వాలంది. చర్యలు తీసుకునేముందు కారణాలు పేర్కొనాలంది. విచారణ జరపకుండా తహశీల్దార్ ఇచ్చిన నివేదిక ఆధారంగా డీలర్షిప్ రద్దు చేస్తూ ఆర్‌డిఓ ఉత్తర్వులు జారీ చేయడాన్ని ఆక్షేపించింది. తహశీల్దార్ తయారు చేసిన నివేదికను డీలరుకు అందజేయలేదని తప్పుపట్టింది. ఆర్‌డిఓ ఉత్తర్వులు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా పేర్కొంటూ వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. చిత్తూరు జిల్లా, మదనపల్లిలో ఎం అరుణకు చెందిన చౌక ధర దుకాణం డీలర్షిప్‌ను మదనపల్లి ఆర్‌డిఓ 2009 ఫిబ్రవరి 18న రద్దు చేశారు. దీనిని జాయింట్ కలెక్టర్ 2009 ఫిబ్రవరి 20న, జిల్లా కలెక్టర్ 2013 ఫిబ్రవరి 10న సమర్థిస్తూ ఉత్తర్వులిచ్చారు. అదే ఏడాది అరుణ వాటిని హైకోర్టులో సవాల్ చేస్తే సింగిల్ జడ్జి డిస్మిస్ చేస్తూ.. 2024 జులై 16న తీర్పు చెప్పారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆమె దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను అనుమతిస్తూ ద్విసభ్య ధర్మాసనం పైవిధంగా తీర్పు వెలువరించింది.

## అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ట్యాంక్‌బండ్వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దళిత సంఘాలు, పలువురు నేతలు అంబేడ్కర్‌కు నివాళి అర్పించారు.

## రష్యాలో పర్యటించనున్న ఇరాన్ విదేశాంగ మంత్రి

పశ్చిమదేశాలతో తన అణు వివాదాన్ని పరిష్కరించడానికి, ఆంక్షలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఆర్థిక వ్యవస్థను విడుదల చేసేందుకు ఇరాన్ తన దౌత్య ప్రయత్నాలను వేగవంతం చేస్తోందని విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బగే తెలిపారు. ఈవారం యుఎన్ అణు వాచ్‌డాగ్ చీఫ్ రాఫెల్ గ్రాస్సిని స్వీకరించనున్నామని అన్నారు.ఇరాన్ మిత్రదేశం, ఐరాస భద్రతా మండలిలో వీటో ప్రయోగంతో పాటు శాశ్వత స్థానం కలిగి ఉన్న రష్యా పశ్చిమాసియా దేశాలు, ఇరాన్ మధ్య అణు చర్చలలో కీలక పాత్ర పోషించింది. గతవారం ఒమన్‌లో సానుకూల, నిర్మాణాత్మక చర్చలు జరిగాయని ఇరాన్ అమెరికాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇరాన్‌లో అణు కార్యక్రమాన్ని పరిష్కరించేందుకు శనివారం తిరిగి సమావేశమయ్యేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి.

## తిరుమల గోశాలలో గోదాణా కాంట్రాక్టర్ వద్ద రూ.78 లక్షల కమిషన్ నొక్కేశారు

పురుగులు పట్టిన ఫీడ్ ను గోవులకు తాగించారనీ, కాలం చెల్లిన మందులను వినియోగించారునీ, వ్యాధి సోకిన గోవులను మిగతా గోవులతో కలిపేశారనీ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ అధికారులను గోశాల లోపలికి కూడా అనుమతించలేదు అని చెప్పారు. గతంలో ఉన్న గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి టిటిడి విజిలెన్స్ ను గోశాలలోకి రానివ్వలేదని అన్నారు. అక్రమ బాగోతం బయటపడుతుందని హరినాథరెడ్డి విజిలెన్స్ ను అడ్డుకున్నారని చెప్పారు. భూమన కరుణాకర్ రెడ్డి %ొ% గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారు అని సంచలన ఆరోపణ చేశారు. గోశాలలో నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. గత పాలకమండలి గోశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, రెండుసార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయని తెలిపారు.

## మొదటి దశలో భూముల వినియోగంపై శ్వేతపత్రం

మొదటి దశలో 34 వేల ఎకరాల్లో సీడ్ కేపిటల్‌కు కేటాయించిన భూములు మినహాయిస్తే 20 వేల ఎకరాలు, ప్రభుత్వ భూములు మరో 15 వేల ఎకరాలు ఎవరికిచ్చారని ప్రశ్నించారు. అద్భుత ప్రపంచం కడతానని అరచేతిలో వైకుంఠం చూపించడం, ఎఐ గ్రాఫిక్స్‌తో మాయ చేయడం, లేనిది ఉన్నట్లుగా నమ్మించడం ఒక్క చంద్రబాబుకే తెలిసిన విద్య అని విమర్శించారు. రాజధాని విస్తరణ పేరుతో విలువైన రైతుల భూములను మళ్ళీ తక్కువకే కాజేసి తన అనునయులకు కట్టబెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసే కుట్ర తప్ప మరోటి కాదన్నారు. సింగపూర్‌ను తలదన్నే ఆకాశ హర్మ్యాలు ఎక్కడీ అని ప్రశ్నించారు. తాజాగా మరో 44 వేల ఎకరాలు గుంజుకోవడం మరో 4 మండలాల రైతులను మోసం చేయడమేనని అన్నారు.



# ప్రపంచ మేధావి, స్ఫూర్తిదాయకమైన మహనీయుడు అంబేద్కర్

## - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించిన మండల ఎస్సై రఘురాం

సూర్య - చిట్వేలి

ప్రపంచ మేధావి, రాజ్యాంగాన్ని రచించి దేశానికే స్ఫూర్తిదాయకమైన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని చిట్వేలి మండల ఎస్సై రఘురాం పేర్కొన్నారు. సోమవారం స్థానిక చిట్వేలి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రఘురాం పోలీస్ సిబ్బందితో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్సై రఘురాం మాట్లాడుతూ ప్రతి భారతదేశ పౌరుడు అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకోవాలని భారత దేశపౌరులుగా మనకు గర్వకారణమని ఆయన అన్నారు. అలాగే ఎందరికో స్ఫూర్తి నింపి రాజ్యాంగ కర్తగా నిలిచి భారత దేశ ఔన్నత్యాన్ని పెంచిన మహా వ్యక్తి అని అటువంటి వ్యక్తికి నివాళులర్పించుకోవడం భారతదేశ పౌరులుగా మనందరం గర్వించదగ్గ విషయమన్నారు. తదుపరి పేదల కళ్ళల్లో సంతోషాన్ని నింపిన మహనీయుడని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్ఐ వెంగయ్య, పోలీస్ సిబ్బంది శివ, శ్రీను, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మేకవారిపల్లె గ్రామసచివాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



సూర్య - బి.కోడూరు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మేకవారిపల్లె గ్రామ సచివాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ సుజన, మండల ఉపాధ్యక్షులు దాదన చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి లక్ష్మీ నరసారెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



సూర్య - ముద్దనూరు

స్థానిక భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముద్దనూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జయంతి ఉత్సవాలు నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి అలవలపాటి ముకుంద రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలాలంకృతం చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనరసింహులు, ఎం.ఆర్.సి. కరీమున్నీసాబేగం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



సూర్య - ముద్దనూరు

మండల స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమ సారథి,ఆర్థికవేత్త,న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరుచేసిన, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి వైసిపి మండల అధ్యక్షుడు నడమల శ్రీధర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు,రామాంజనేయులు, వెంకటరెడ్డి, గంగరాజు, వెంకట్ఆర్ట్స్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయానికి కట్టుబడిన వ్యక్తి బి.ఆర్.అంబేద్కర్

### - జనసేన కోఆర్డినేటర్ నల్లవంశెట్టి నాగార్జున



సూర్య - జమ్మలమడుగు

సామాజిక న్యాయానికి కట్టుబడి కృషిచేసిన మహానుభావుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని జమ్మలమడుగు జనసేన పార్టీ కోఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున తెలిపారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ కులం మతం వర్గం అనే బేధం లేకుండా అందరికీ న్యాయం కల్పించేందుకు రాజ్యాంగం సమకూర్చారన్నారు దేశంలోని ప్రతి పౌరుడు ప్రభుత్వం ద్వారా పొందవలసిన హక్కులను రాజ్యాంగంలో పొందపరచారన్నారు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా రాజ్యాంగాన్ని రూపొందించి మన దేశ కీర్తి ప్రతిష్టలను ప్రజ్వరిల్లింపజేశారన్నారు ఈ కార్యక్రమంలో కడప జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు పవన్ కుమార్,వినయ్, ఉదయ్, సుధాకర్, సాయి, సిద్ధూ,కన్నయ్య,సన్నీ,పండు, చిన్న,నానీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలు



సూర్య - జమ్మలమడుగు

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్యానికి మేలని టిడిపి నియోజకవర్గ ఇన్ ఛార్జి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామి రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ సుబ్బరామి రెడ్డి సందర్శించి ప్రకృతి వ్యవసాయంపై ఆరా తీశారు. పండించిన కూరగాయలు ఆకుకూరలు కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఈ స్టాల్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలని ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తుందన్నారు.అనంతరం ఎం.టి శ్యామ్ మాట్లాడుతూ డిపిఎం ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఈ స్టాల్ ను ఏర్పాటు చేస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు మండల ఏపీసీఎన్ ఎఫ్ ఎల్ -1 బాల నారాయణ, ఎల్-2 రమేష్, ఐ.సి.ఆర్పీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లును వెంటనే రద్దు చేయాలి

### -వక్ఫ్ బోర్డు జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్, భారీ ర్యాలీ




సూర్య - వేంపల్లి

వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లును వెంటనే రద్దు చేయాలని, వక్ఫ్ బోర్డు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిమాండ్ చేసి భారీ ర్యాలీ నిర్వహించారు. వేంపల్లి నాలుగు రోడ్ల కూడలిలోని మర్కస్ మసీదు నుంచి ప్రారంభమైన ర్యాలీ కడప రోడ్డు, ఆర్టీసీ బస్టాండు, పాతపేట, గాంధీ రోడ్డు మీదుగా అడ్డ రోడ్డు వరకు కొనసాగించారు. ఈ ర్యాలీ లో ముస్లిం మత పెద్దలు, ముస్లిం మైనార్టీలు, భారీగా పాల్గొన్నారు.

## వాడ వాడలా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



సూర్య - కృత్తివెన్ను.

కృత్తివెన్ను మండలంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు జై భీమ్ ఆర్మీ ఆర్గనైజేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో శీతనపల్లి ప్రధాన సెంటర్లో అంబేద్కర్ చిత్రపటానికి ఎంపీపీ గరుడ ప్రసాద్ టీ డీ పీ మండల ప్రధాన కార్యదర్శి పిన్నిటి రత్తయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కృత్తివెన్ను గుడిదిబ్బ లో సాదే ప్రభుదాస్ అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ మహాశయుని పుట్టినరోజు వేడుకలలో మాజీ ఎంపీపీ వట్టికూటి విశ్వేశ్వరరావు సర్పంచ్ రామతులసి చేకూరి భాస్కర్ రావు అధికారి అప్పి పాల్గొన్నారు మండల ప్రజాపరిషత్ మరియు తాసిల్దార్ కార్యాలయం నందు తాసిల్దార్ సోమేశ్వరరావు డిటి శశి కుమార్ మరియు రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు లక్ష్మీపురం లో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకల్లో జడ్పిటిసి మైలా రత్న కుమారి, జీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, జాన్ రత్నం, సర్పంచ్ పులగం సుబ్రహ్మణ్యం, లక్ష్మీపురం సర్పంచ్ కొల్లాటి రాజు, ముంద్రునవీన్, బూసే ధీనరాజు, పడతడికి గ్రామంలో దాసరి బాలజేసు, పాలపర్తి ప్రకాష్, పాలపర్తి తాతాజీ, పాలపర్తి యోనా, మరియు జై భీమ్ ఆర్మీ అధ్యక్షుడు హేమచలం గౌరవ అధ్యక్షుడు సాదేరాజు, ఉపాధ్యక్షుడు జాన్ కిషోర్ , కలిగిత అలెగ్జాండర్, వర్ధనపు రత్నం, ముంద్రు యేసు, జి విద్యాసాగర్ , పి కార్తీక్,తదితరులు పాల్గొని దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కీర్తించారు. మండలంలో గల అన్ని దళిత గ్రామాల యువకులు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు

## జనసేన పార్టీలోకి ముగ్గురు కార్పొరేటర్లు..



సూర్య -విశాఖపట్నం

జీవీఎంసీలో అవిశ్వాసం నెగ్గేందుకు జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ వ్యూహాలు ఫలిస్తున్నాయి. జీవీఎంసీ మేయర్ కూటమి ఖాతాలోకి తీసుకురావడానికి వంశీకృష్ణ శ్రీనివాస్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. జనసేన పార్టీ ఇప్పటికే 11 మంది కార్పొరేటర్లు ఉండగా మరో ముగ్గురు కార్పొరేటర్లు జనసేన పార్టీలో చేర్చేందుకు సమ్మహాలు చేస్తున్నారు. సీనియర్ నాయకులు బెహరా భాస్కర్ రావు కూడా పార్టీ కండువా కప్పేందుకు సిద్ధమవుతున్నారు. సీనియర్ నాయకులు బెహరా భాస్కరరావు, ఆయన సతీమణి 91 వ వార్డు బెహరా వెంకట స్వర్ణలత శివ దేవి , ఆయన కోడలు 92వ వార్డు కార్పొరేటర్ జ్యోత్స్న లతో సంప్రదింపులు జరిపి జనసేన పార్టీలో చేరేందుకు మార్గం సుగమనం చేశారు. అదేవిధంగా కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి జనసేన పార్టీ లో చేరనున్నారు.విశాఖ నగర జనసేన అధ్యక్షులు, విశాఖ సౌత్ ఎమ్మెల్యే శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్, మాజీ మంత్రివర్యులు , అనకాపల్లి శాసనసభ్యులు శ్రీ కొణతాల రామకృష్ణ గారు ,రూరల్ జనసేన అధ్యక్షులు , పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గారు సారధ్యం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి వర్యులు , జనసేన అధ్యక్షులు శ్రీ కొణిదెల పవన్ కల్యాణ్ గారి సమక్షం లో జనసేన పార్టీలో త్వరలో చేరనున్నారు. దీంతో జీవీఎంసీ అవిశ్వాస తీర్మానంలో కూటమి పార్టీ నెగ్గేందుకు పూర్తి మెజారిటీ వచ్చినట్టే. ఇప్పటికే కూటమి కార్పొరేటర్ లో జీవీఎంసీ అవిశ్వాసంలో నెగ్గడానికి రెండు మూడు ఓట్లు తక్కువ ఉన్నట్టు ప్రచారం జరుగుతుంది. అవిశ్వాసం నెగ్గడం కష్టమే నన్న తరుణంలో దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కార్పొరేషన్ ను కూటమి ఖాతాలో వేసే బాధ్యతను తన భుజస్కంధాలపై వేసుకున్నారు. ఇందులో భాగంగా బెహరా భాస్కరరావు ఆయన సతీమణి కోడలు ఇద్దరినీ జనసేన పార్టీలో చేర్చడానికి సిద్ధం చేశారు. దీంతో జీవీఎంసీ మేయర్ పీఠం కూటమి పార్టీ ఖాతాలో చేరబోతుంది.

## దళిత మహిళా సర్పంచ్ ను అగౌరవ పరిస్తే సహించం : చలమలశెట్టి రమేష్ బాబు

సూర్య - హనుమాన్ జంక్షన్

బాపులపాడు గ్రామ పంచాయతీ దళిత మహిళా సర్పంచ్ కి అన్యాయం జరిగింది. చూస్తూ ఊరుకోను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు బాపులపాడు గ్రామపంచాయతీ లో అగ్రవర్ణాలు తొక్కేసారు. గత 8 నెలలుగా దళిత మహిళా సర్పంచ్ ను పంచాయతీ ఆఫీస్ కు రాకుండా అడ్డుకొన్నారని బాపులపా పంచాయతీలో ప్రజలు కోడై కూస్తున్నారని గన్నవరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం బాపులపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభకు హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోజు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి దళిత మహిళా సర్పంచ్ కమలాబాయ్ కి స్వాతంత్ర్యం వచ్చింది. అందుకే ఈ రోజు పంచాయతీ ఆఫీస్ లో జరిగే గ్రామ సభకు వచ్చారు.పంచాయతీ అధికారులు గాని పనిచేసే సిబ్బంది గాని వార్డ్ సభ్యులు గాని ఈ రోజు నుండి ఆమె మాటకు విలువ ఇవ్వండి. అధికారాలు ఆమెకే ఉండాలి. అగ్రవర్ణాలు పరిపాలించడం కుదరదు. ఆమెకు అండగా మేముంటాం,స్టాఫ్ కూడా ఆమె చెప్పినట్లు నడుచుకోండి. ఆమెను పంచాయతీ ఆఫీస్ కు రాకుండా గత 8 నెలలుగా గుడ్డి పరిపాలన సాగించారు.ఈ రోజు నుండి చెల్లదు. బాపులపాడు పంచాయతీ ఆఫీస్ లోనే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తుంటే చూస్తూ ఊరుకోను అని చలమలశెట్టి హెచ్చరించారు. ఈ గ్రామ సభలో సెక్రెటరీ శేష పూర్ణేశ్వరి, జెడ్ పి టి సి గంగాభవాని, ఎం పి పి నగేష్, ఈఓ పి ఆర్ డి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు..

## అధునాతన సౌకర్యాలతో హనుమాన్ జంక్షన్ లో మెడివ్యాలి హాస్పటల్: చైర్మన్ పంచకర్ల



సూర్య - హనుమాన్ జంక్షన్

హనుమాన్ జంక్షన్ బైపాస్ ప్రక్కన నూతనంగా నిర్మించిన మెడివ్యాలి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను మంగళవారం రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభిస్తారని మెడివ్యాలీ చైర్మన్ పంచకర్ల వరప్రసాద్ సోమవారం సాయంత్రం జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎం పి బాలశౌరి, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ బాలాజీ, జిల్లా ఎస్పి గంగాధర్, ప్రముఖ డాక్టర్ దుట్టా రామచంద్రరావు తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. అధునాతన సాంకేతిక సౌకర్యాలతో గ్రామీణ ప్రాంతమైన హనుమాన్ జంక్షన్ లో ఈ హాస్పిటల్ నిర్మించటానికి మేమంతా ఇక్కడ జన్మించి పెరిగాయని అందుకే ఇక్కడ హాస్పటల్ పెట్టటానికి ముఖ్య కారణమని అన్నారు. 5 గురు ఒకే కుటుంబ సభ్యులం కలసి ఈ హాస్పటల్ పెట్టాలని నిర్ణయం తీసుకున్నామని చైర్మన్ అన్నారు. ఈ హాస్పటల్లో 24 గంటలు డాక్టర్స్ అందుబాటులో ఉంటాయని అన్నారు. అధునాతనమైన బయో కెమిస్ట్రీ లాబ్ సౌకర్యం ఉందన్నారు. జనరల్ మెడికల్ తో పాటు ఆర్థోపెడిక్, గైనకాలజి, కార్డియాలజీ, న్యూరాలజీ తదితర అన్ని రకాలకు చెందిన ప్రముఖ డాక్టర్ లు ఈ హాస్పటల్లో ఉంటారని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో ఇంకా మెడివ్యాలి డైరెక్టర్లు పంచకర్ల రమేష్ చక్రవర్తి, డాక్టర్ పంచకర్ల సుధ, పోలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు : రాష్ట్ర మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర



సూర్య -మచిలీపట్నం.

కృష్ణాజిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సోమవారం నాడు ఘనంగా జరిగింది. స్వతంత్ర భారత దేశాన్ని అంబేద్కర్ కలలుగన్న విధంగా అసమానతలు లేని దేశంగా తీర్చిదిద్దుకుందామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా మచిలీపట్నంలోని లక్ష్మీ టాకీస్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎన్ కన్వెన్షన్ హాల్‌లో స్ఫూర్తి, మథర్ థెరిస్సా ఫౌండేషన్ , దళిత జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోనే మేలైన రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన అంబేద్కర్ చిత్తశుద్ధి అజరామరం అన్నారు. కుల మత బేధాలు లేని విధంగా, అందరికీ సమాన హక్కులు కల్పిస్తూ రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఏడాదిలోనే అంబేద్కర్ భవనాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని, అంబేద్కర్ స్ఫూర్తిని కాపాడడంలో ప్రజలు కూడా తమ వంతు సేవ చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర విన్నవించారు. కార్యక్రమంలో ఎంపీ వల్లభనేని బాలశౌరి , ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు , జనసేన ఇంఛార్జి బండి రామకృష్ణ , జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ , జిల్లా ఎస్పీ గంగాధర్ రావు , ముడా ఛైర్మన్ మట్ట ప్రసాద్ , రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ , తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట సచివాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



సూర్య - ఒంటిమిట్ట

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఒంటిమిట్ట సచివాలయంలో సర్పంచ్ కె సుజాత అధ్యక్షతన గ్రామసభ సమావేశము నిర్వహించారు. గ్రామ సభకు ముఖ్యఅతిథిగా డివిజనల్ పంచాయతీ అధికారి భాస్కర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం సృష్టికర్త అంబేద్కర్ ఆశయాల మేరకు ప్రతి ఒక్కరూ చట్ట పరిధిలో నడుచుకోవాలని తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని భారత ప్రభుత్వ సంస్థ సెలవు దినంగా ప్రకటించడం చాలా గర్వకారణమైన విషయమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రజలంతా నడవాలని ఆయన రాసిన రాజ్యాంగం ప్రకారం భారతీయులంతా నడవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కష్టపడిన తీరును ఆయన క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉపాధి సిబ్బంది మాజీ సర్పంచ్ కత్తి నరసింహులు పాల్గొన్నారు.


## అంబేద్కర్ కు నివాళులర్పించిన వికలాంగుల సేవా సంఘం అధ్యక్షులు ఆంధ్రయ్య



సూర్య - చిట్వేలి

ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం వికలాం గుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జె.యన్ అంద్రయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంద్రయ్య, అంబేద్కర్ సేవ సంఘం సభ్యులు కడప, చిట్వేలి, నెల్లూరు, తిరుపతి క్రాస్ రోడ్ లోని మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికీ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జె.యన్ ఆంధ్రయ్య కేవీపీస్ జిల్లా అధ్యక్షులు ఓబిలి పెంచలయ్య, సర్పంచ్ ఈశ్వరయ్య, పద్మాకర్, సుధాకర్, సాయిరాం, కాకి శ్రీనివాసులు, అంబేద్కర్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి - మున్సిపల్ కమిషనర్



సూర్య - జమ్మలమడుగు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జమ్మలమడుగు మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పాత బస్టాండ్‌లోని తన కార్మికులతో కలిసి బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆయన అనుసరించిన ఆశయాలను ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని అన్నారు రాజ్యాంగ నిర్మాత దేశ పౌరుడు బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు సామాజిక న్యాయానికి కట్టుబడి కృషి చేసిన మహానుభావుడు భారత్ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ సేవా సమితిచే చలివేంద్రం ప్రారంభం



సూర్య - ఖాజీపేట

మండలం పరిధిలోని బి. కొత్తపల్లి గ్రామపంచాయతీ కుమ్మర కొట్టలు గ్రామం కడప - కర్నూల్ జాతీయ రహదారి ప్రక్కన అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గంగిరెడ్డి సుబ్బమ్మ చేతుల మీదగా ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుబ్బమ్మ మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో ఉంచుకొని యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేసి జాతీయ రహదారి వెంట వెళ్ళు బాటసారులకు, వాహనదారులకు చల్లని మంచినీరు అందించి దప్పికలను తీర్చడం చాలా సంతోషించదగ్గ విషయం అని అభినందించారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు గంగిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, గాజులపల్లి రామసుబ్బారెడ్డి,సభ్యులు వాగ్దాదం శివశంకర్, కృష్ణ, తాళ్ల వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు

## పొలాలకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్డు ను ఏర్పాటు చేయాలి

### - నేషనల్ హైవే బైపాస్ రోడ్డు వద్ద రైతులు నిరసన కార్యక్రమం

సూర్య - పోరుమామిళ్ల

రైతుల పొలాలలోకి వెళ్లేందుకు సర్వీస్ రోడ్డు ను ఏర్పాటు చేయాలంటూ బద్వేల్ మండలంలోని గుంతపల్లె సమీపంలో ని నేషనల్ హైవే బైపాస్ రోడ్డు వద్ద రైతులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. బద్వేల్ గుంతపల్లె సమీపంలో ఎన్ హెచ్ 67 హైవే బైపాస్ రోడ్డు పనులు జరుగుతున్ననేపథ్యంలో రోడ్డు ప్రక్కన 100 మీటర్ల లో పొలాలకు సర్వీస్ రోడ్డు లేకపోవడంతో 5 కిలోమీటర్లు మేర తిరిగి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల పొలాలకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్డు ను ఏర్పాటు చేయాలని రైతుల కోరుతున్నారు. రోడ్డును వేయకపోతే జిల్లాస్థాయిలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు



## జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వినూత కోట అధ్వర్యంలో అంబేద్కర్ కు ఘణ నివాళి

సూర్య – శ్రీకాళహస్తిటౌన్

డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జ్ వినుత కోటా ఆధ్వర్యంలో జనసేన పార్టీ తరపున పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, జన సైనికులు, వీర మహిళలతో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివక్షకు తావు లేకుండా ప్రతీ భారతీయుడికి సముచిత హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రచించిన మహనీయులు అంబేద్కర్ అని కొనియాడారు. అదేవిధంగా ఆంధ్రలో గత 5 సంవత్సరాలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కాకుండా నిరంకుశ దోరణిలో జగన్ పాలన సాగిందని, రాజ్యాంగానికి ఉన్న గొప్పతనం వల్లే అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపి, ప్రజా ప్రభుత్వం కూటమి కి ప్రజలు పట్టం గట్టరాని తెలిపారు. నిజమైన అంబేద్కర్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ఆంధ్రలో పాలన సాగిస్తుందని తన మన బేధం లేకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చట్టాలు అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని పేదలకు పుచ్చకాయలు, మజ్జిగ ,చాక్లెట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పేట చంద్రశేఖర్, కావలి శివకుమార్, నితీష్ కుమార్, పేట చిరంజీవి, లక్ష్మి, రాజ్య లక్ష్మి, శీను, వెంకట రమణ యాదవ్, జ్యోతీ రామ్, సురేష్, దినేష్, ఉదయ్, దుమ్ము రాయల్, చందు తదితరులు పాల్గొన్నారు.



# సూర్య
## సంపాదకీయం

# ముర్షిదాబాద్‌లో ఏం జరుగుతోంది?



వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. సెంట్రల్ బెంగాల్ జిల్లా అయిన ముర్షిదాబాద్‌లో పరిస్థితులు అదుపు తప్పాయి. ఈ హింసాత్మక ఘటనలో ముగ్గురు మరణించారు. మరణించిన వారిని ఎజాజ్ అహ్మద్ (17), హర్‌గోవింద్ దాస్ (65), చందన్ దాస్(35)గా గుర్తించినట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. హర్‌గోవింద్, చందన్‌లు తండ్రికొడుకులని.. వీరు మేకల వ్యాపారం చేస్తూ చాలీచాలని సంపాదనతో జీవిస్తున్నారని పొరుగింటి వారు చెప్పారు. ఈ హింసాత్మక ఘర్షణల్లో పలువురికి గాయాలయ్యాయి. ఇప్పటి వరకు 150 మందిని పైగా అరెస్ట్ చేసినట్లు సీనియర్ పోలీసు అధికారి చెప్పినట్లు వార్తా సంస్థ పీటీఐ రిపోర్ట్ చేసింది. ప్రజలు శాంతియుతంగా ఉండాలంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోరారు. "రాజకీయ ప్రయోజనాల కోసం అల్లర్లను ప్రేరేపించవద్దు" అని తన ఎక్స్ హ్యాండిల్‌లో అభ్యర్థించారు. ఈ హింసాత్మక ఘర్షణల తర్వాత, రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని పార్టీలు మతాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఆరోపించింది. సుమారు 26 వేల మంది స్కూల్ టీచర్లు తమ ఉద్యోగాలను పోగొట్టుకున్న విషయం నుంచి ప్రజల దృష్టి మళ్లించి, ఓటు బ్యాంకును పొందేందుకు టీఎంసీనే ఈ హింసను ప్రేరేపిస్తుందని ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రత్యారోపణ చేసింది. బెంగాల్‌లో వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు. రాష్ట్రానికి తక్షణమే కేంద్ర భద్రత బలగాలను పంపించాలని కోల్‌కతా హైకోర్టు ఆదేశించింది. జిల్లాకు కేంద్ర భద్రతా బలగాలను పంపించాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి వేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది. బెంగాల్ ఉన్నతాధికారులతో కేంద్ర హోం శాఖ కార్యదర్శి మాట్లాడినట్లు వార్తా సంస్థ ఏఎన్ఐ రిపోర్ట్ చేసింది. అవసరమైన సాయమంతా అందిస్తామని హోం శాఖ కార్యదర్శి తెలిపినట్లు పేర్కొంది. ముర్షిదాబాద్‌లోనే 300 మంది బీఎస్ఎఫ్ సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు హోం శాఖ కార్యదర్శి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు అదనంగా బలగాలను అక్కడకు పంపించినట్లు తెలిపారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ముర్షిదాబాద్ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి. ఉత్తర బెంగాల్‌ను దక్షిణ బెంగాల్‌తో అనుసంధానించే జాతీయ రహదారి 12పై ఉన్న సజూర్ మోర్ ప్రాంతంలో, ధులియాన్ మున్సిపాలిటీకి చెందిన జఫ్రాబాద్ పట్టణంలో నెలకొన్న హింసాత్మక ఘర్షణల్లో ముగ్గురు చనిపోయారు. ఈ రెండు ప్రాంతాలు బంగ్లాదేశ్ సరిహద్దులో ముర్షిదాబాద్ జంగీపూర్ సబ్‌డివిజన్‌లో ఉన్నాయి."17 ఏళ్ల ఎజాజ్ అహ్మద్‌కు సజూర్ మోర్‌లో బుల్లెట్ తగిలింది. వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. అహ్మద్ చనిపోయారు." అని బెంగాలీ వార్తా పత్రికకు ముర్షిదాబాద్‌కు చెందిన ఒక సీనియర్ జర్నలిస్ట్ చెప్పారు." జఫ్రాబాద్‌లో తండ్రి, కొడుకు మృతదేహాలను గుర్తించారు. వారి శరీరాలపై గాయాల గుర్తులు ఉన్నాయి. ఈ గుర్తులు బట్టి వారు హత్యకు గురైనట్లు తెలుస్తోంది" అని తెలిపారు. అహ్మద్‌ను ఎవరు చంపారో ఇప్పటి వరకు పోలీసులు ధ్రువీకరించలేదు. దాస్ కుటుంబ సభ్యుల మరణం పైనా రకరకాల కథనాలు వస్తున్నాయి. స్వీట్ల తయారీదారు హేమంత్ దాస్ దిఘ్రీలో ఉంటుంటారు. ఇది జఫ్రాబాద్‌కు పక్కనే ఉంటుంది. తాను హర్‌గోవింద్ దాస్ ఇంటికి వెళ్లినట్లు హేమంత్ దాస్ చెప్పారు. తండ్రీకొడుకులను ఎందుకు హత్య చేశారో తెలియడం లేదని హేమంత్ దాస్ ఫోన్‌లో ఒక జర్నలిస్టుతో చెప్పారు." వారిది (దాస్ కుటుంబం) మేకల వ్యాపారం చేసే చిన్న కుటుంబం. ఎందుకు వారిని లక్ష్యంగా చేసుకున్నారో నాకు తెలియడం లేదు" అని హేమంత్ దాస్ అన్నారు. తొలుత రాళ్లు రువ్వారు. ఆ తర్వాత వారి ఇంటిపై కొందరు వ్యక్తులతో ఉన్న గుంపు దాడి చేసింది. వారిని దోచుకునేందుకు ప్రయత్నించింది. దాస్ కుటుంబం ప్రతిఘటించినప్పుడు, ఆ గుంపు వారిని కొట్టి చంపేసింది" అని హేమంత్ దాస్ చెప్పారు. రెండు వర్గాల మధ్య ఘర్షణల్లో తండ్రి, కొడుకు చనిపోయారని మరో స్థానిక జర్నలిస్టు చెబుతున్నారు. జాతీయ రహదారిపై ఉన్న నిరసనకారులకు ఈ విషయం తెలియగానే, అల్లర్లు జరిగాయి. దుకాణాలను ధ్వంసం చేశారు." అని ఆయన చెప్పారు. ఘర్షణలలో చాలా వాహనాలు మంటల్లో కాలిపోయాయి. ఆస్తుల ధ్వంసమయ్యాయి. రతన్ పూర్‌లోని ఆలయం, శివమందిర్ ప్రాంతంలోని మసీదును లక్ష్యంగా చేసుకుని ఈ అల్లర్లు జరిగాయి. జఫ్రాబాద్‌లో ఘర్షణలు నెలకొనడం దురదృష్టకరం. ఎందుకంటే, హిందువులు, ముస్లింలు ఇక్కడ ఎప్పుడూ శాంతియుతంగా జీవిస్తుంటారు. ఈ ఘర్షణల నుంచి ఆలయాన్ని రక్షించేందుకు రతన్‌పూర్‌లో శాంతి సమావేశాన్ని రెండు వర్గాలు ప్రతినిధులు నిర్వహించారు" అని ఒక టీచర్ తెలిపారు. 2011 జనగణన ప్రకారం, ముర్షిదాబాద్‌లో 66 శాతానికి పైగా ముస్లిం జనాభా. తాజాగా జరిగిన అన్ని ఎన్నికల్లో దాదాపు ప్రతి సీటును తృణమూల్ కాంగ్రెస్ చేజిక్కించుకుంది. ముర్షిదాబాద్‌లో ఉన్న ముగ్గురు ఎంపీలు కూడా అధికార పార్టీకి చెందినవారే. రాష్ట్ర అసెంబ్లీలో ముర్షిదాబాద్ నుంచి 22 సభ్యులు ఉండగా అందులో 20 మంది టీఎంసీకి చెందినవారే. ఉత్తర ముర్షిదాబాద్ ప్రాంతంలో ఈ హింసాత్మక ఘర్షణలు జరిగాయి. ఈ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలందరూ తృణమూల్ కాంగ్రెస్‌వారే. అంతేకాక, మొత్తం 8 మున్సిపాలిటీల్లో ఏడు ఈ పార్టీ నియంత్రణలో ఉన్నాయి. బీజేపీ ఉనికినే లేకుండా ఇంత ఎక్కువ మెజార్టీతో టీఎంసీ ఉన్నప్పటికీ, పరిస్థితి ఎలా అదుపు తప్పింది? అనేది ప్రస్తుతం మనం అడగాల్సిన ప్రశ్న" అని ముర్షిదాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు అన్నారు.'ఎందుకంటే, దుకాణాలను తగలపెట్టే టప్పుడు పోలీసులు చర్యలు తీసుకునేందుకు నిరాకరించారు. వారికి సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకోవడానికి స్థానిక అథారిటీలు నిరాకరించడంతోనే ఇలా జరిగిందని నాకు తెలిసింది." అని తెలిపారు.



కన్నెగంటి సజ్జనరావు
ఎడిటర్,
సూర్యదినపత్రిక విజయవాడ
9948036048

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు - తలపా దామోదరం రెడ్డి

సూర్య ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భావి భారత భవిష్యత్ నిర్మాత, రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపున గజ మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన తిరుపతి జిల్లా డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల మతాలకు అతీతంగా ఓటు హక్కు కల్పించాలని ప్రజలందరికీ సమన్యాయం కలగాలని స్త్రీలకు సమాన హక్కు రావాలని పరితపించినటువంటి మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలియజేశారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారు చేసినటువంటి సేవలను స్మరించుకుంటూ ఈ దినం బడుగు బలహీన వర్గాల వారు రాజ్యాధికారాన్ని మరియు అభివృద్ధి ఫలాలను పొందగలుగుతున్నారంటే అది అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగం వల్లేనని అంతటి మహనీయుని మనం స్మరించుకోవడం ఎంతో గర్వకారణమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మునిరాజా, ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువత అధ్యక్షులు నవీన్, వెంకటరత్నం, గుణశేఖర్, ఆసిఫ్, నగేష్, నాగరాజు, మహేష్, సంతోష్, చిరంజీవి, చరణ్, జోసఫ్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు...

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కు ఘన నివాళులు అర్పించిన మల్లారపు బ్రదర్స్

సూర్య – తిరుపతి రూరల్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మల్లారపు ప్రజలు మల్లారపు బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించిన ప్రజలు. ఈ సందర్భముగా మల్లారపు బ్రదర్స్ రమణ, వాసు మాట్లాడుతూ.. న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. అంటరానితనం పై అలుపెరగని పోరు చేశారాయన. దళితులు, గిరిజనులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత కృషి చేసిన మహనీయుడాయన. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కృషిని స్మరించుకున్నారు. అంతేకాకుండా మల్లారపు వాసు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనగాని వర్గాలకు దేవుడు లాంటివాడని ప్రతి ఏటా ఆయన్ని పూజించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మల్లారపు ప్రజలు బంధువులు నాయకులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు...

## నగరపాలక సంస్థలో భారతరత్న డా. బిఆర్.అంబేద్కర్ ఘన నివాళి

సూర్య – తిరుపతి నగరం



రుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య లు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాల్లో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, మానవ హక్కులు, విద్యా స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన కృషి అపూర్వమైనవి అన్నారు. ప్రతిభ ఉంటే అందరిలో ప్రత్యేక గుర్తింపు సాధించవచ్చు అనేందుకు అంబేద్కర్ నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, డిసిపి మహా పాత్ర, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హాసీమ్, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు...

## శ్రీచైతన్య పాఠశాల నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

సూర్య – కోట




తిరుపతి జిల్లా కోట మండలం కోట లోని శ్రీచైతన్య పాఠశాల నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీచైతన్య పాఠశాల యందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోను చిరంజీవి, డీన్ శివయ్య, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు...

## వాడవాడలా ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు


సూర్య – చిల్లకూరు



చిల్లకూరు మండలం తిమ్మన్నగారిపాలెం హరిజనవాడ లో అంబేద్కర్ 135 జయంతి వేడుకలు ఆ గ్రామ సర్పంచ్ గిద్దలూరు సుమలత ఆధ్వర్యంలో అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిల్లకూరు తహసీల్దార్ కే. శ్రీనివాసులు, ఎస్సై సురేష్ బాబు, ముత్యాలపాడు వీఆర్వో గిద్దలూరు రమణయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ గిద్దలూరు సుమలత మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కి అంబేద్కర్ కృషి ఎనలేనిదని ఆమె కొనియాడారు రాజ్యాంగాన్ని రూపొందించి భారతదేశానికి అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు అనంతరం చిల్లకూరు తహసీల్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి అంటరానితనాన్ని రూపుమాపటం జరిగిందన్నారు రాజ్యాంగం ద్వారా అభివృద్ధి ఫలాలు మనమందరం అనుభవిస్తున్నామన్నారు చట్టసభల్లో 30% రిజర్వేషన్ పొంది మన హక్కులు మనం కాపాడుకుంటున్నట్లు ఆయన తెలిపారు ప్రతి ఒక్కరూ ఆయనని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులు చదివి దేశానికి ఉపయోగపడాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ గ్రామ కమిటీ చైర్మన్ జోగి శివ,కన్వీనర్ ఆనంద్, ట్రెజరర్ గిద్దలూరు పవన్,కమిటీ మెంబర్లు పాలేపు మని,మోస సుందరయ్య, పాలేపు మణిరత్నం,గిద్దలూరు ప్రసన్న,జోగి తమ్ము, జోగి రూప,జి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కోటలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

సూర్య, – కోట



తిరుపతి జిల్లా కోట మండలం కోటలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ని తెలుగుదేశం పార్టీ మైనారిటీ తిరుపతి అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఘన నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చేసినటి వంటి సేవలను ఆయన కొనియాడారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి, మధు యాదవ్, కోటారెడ్డి, నౌషాద్ బాషా, కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బాలకృష్ణ యాదవ్, తదితర నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...

## చింతల బోయిన కుటుంబాన్ని ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూర్య – ఓజిలి



తిరుపతి జిల్లా ఓజిలి మండలం వేర్లగునపాడు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చింతల బోయిన విజయ్ కుమార్ పెద్దమ్మ చింతల బోయిన రాగమ్మ ఆదివారం తెల్లవారుజామున మరణించారు. విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటిసంజీవయ్య వీర్లగునపాడు కి వెళ్లి ఆమె మృతి పట్ల సంతాపం పట్టించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ దేవుడు ఈ కుటుంబానికి మనోధైర్య నివ్వాలని ఆ కుటుంబ సభ్యులు చింతలబోయిన రామ్మోహన్ వెంకటేష్ నారయ్య సుబ్బయ్య వీరందరిని మాజి ఎమ్మెల్యే ఓదార్పు చెప్పారు. ఆయన వెంట ఓజిలి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి ఎస్కే ఖాదర్ బాషా ఉచ్చూరు నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి

సూర్య – కోట



తిరువతి జిల్లా కోట మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది, మాజీ జడ్పిటిసి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ..అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి అంటరానితనాన్ని రూపు మాపడం జరిగిందని. దేశంలోని బడుగు బలహీన వర్గాలు అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా అభివృద్ధి పాలాలు అందుతున్నాయని కొనియాడారు, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా ఎంతో మంది నిరుపేదలకు కూడు గూడు లభించింది అన్నారు, దానికనుగుణంగానే మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తు గల అంబేద్కర్ స్మృతి వనం నిర్మించాడని చెప్పారు, ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోట మండల అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.పాదర్తి రాధా కృష్ణారెడ్డి, జడ్పిటిసి కోటయ్య, మాజీ జెడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్, నేదురుమల్లి హరీష్ చంద్ర రెడ్డి, చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి, కోట మండల జాయింట్ సెక్రెటరీ పాముల సురేంద్ర, పరంధామ రెడ్డి, రాజారెడ్డి, శశి రెడ్డి, తూపిలి నాగరాజు, కర్లపూడి పెంచలయ్య, సోషల్ మీడియా కో కన్వీనర్ ఆములూరి నాగార్జున, మాజీ ఎంపీటీసీ రాయపు సురేంద్ర, కర్లపూడి బుజ్జియ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు

సూర్య– తడ



తడ మండలం మాంబట్టు గ్రామంలో రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా గ్రామ యువత మాట్లాడుతూ దేశానికే అపురూపమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కె దక్కుతుందని నేటి యువత అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఆయన కన్న కలలు కొనసాగించేలా ముందుకు సాగాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శ్రీపతి, మనోహర్, చెంగయ్య, మునీశ్వరయ్య, సంపత్ కుమార్, విశ్వనాథం, దుష్యంత్, సుశాంత్, నాగరాజు, వెంకయ్య, చంద్రయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

## వరదయ్యపాలెం లో ఘనంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

సూర్య – వరదయ్యపాలెం



దళిత నాయకులు చిన్న ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం అంబెడ్కర్ జయంతి నిర్వహించిన నాయకులు ఏర్పాటు చేసిన జయంతి సభలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మండల అంబెడ్కర్ వారసులు తదుపరి అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల దళిత వారసులు చిన్న మాజీ సర్పంచ్. వరదయ్యపాలెం పోలీసు హెడ్ కానిస్టేబుల్ సాయిబాబా, హరిప్రసాద్, ఉదయ్ గణేష్, మరియు ఎల్ఐసి వెంకట కృష్ణయ్య, ఎస్సి సెల్ అధ్యక్షులు అక్కరపాక ప్రభాకర్, ఎన్టీఆర్, వెంకయ్య, మీడియా మిత్రులు సమర్ల.హరి, ఉమా గుత్తి, త్యాగరాజు, దొడ్డి శేఖర్, మహేష్, ఇళయరాజా, సూర్య గజేంద్ర, మహేష్, ప్రధాన ఉపాధ్యాయులు ముని సుబ్రహ్మణ్యం, హరినాద్, విరాస్వామి, దుద్దు వేణు, చిలమత్తూరు కిషోర్, సర్పంచ్ నాగేశ్వరావు, శివి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు...



# బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్

## - బద్వేల్ కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న

సూర్య – పోరుమామిళ్ల

బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి రాజ్యాంగ నిర్మత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని బద్వేలు కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న పేర్కొన్నారు. సోమవారం పోరుమామిళ్ల మండలంలోని అంబేద్కర్ సర్కిల్ దగ్గర అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బద్వేల్ కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఒక దళిత. పేద కుటుంబం లో పుట్టి అణగారిన వర్గాల కోసం పోరాడుతూ ముఖ్యంగా బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరాయంగా పోరాడి నటువంటి ఒక గొప్ప వ్యక్తి అని ఆయన కొనియాడారు. అదే విధంగా స్వేచ్ఛ.సమానత్వం కోసం నిరంతరాయంగా కృషి చేశారని ఆయన తెలిపారు.అలాగే ప్రపంచం లో కెల్లా అతి పెద్ద రాజ్యాంగాన్ని రచించినటువంటి ఒక గొప్ప వ్యక్తి అని. మనం ఇంత స్వేచ్ఛగా తిరుగుతున్నామంటే అంబేద్కర్ కల్పించిన హక్కులేనని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సమితి నాయకులు. దళిత సంఘం నాయకులు ముత్యాల ప్రసాద్ రావు. ఎంబడి ఈశ్వర్. నాగదాసరి రాజశేఖర్. చాటకొండు శ్రీనివాసులు. ఇండ్ల విజయభాస్కర్. సగిలి జాకోబ్. నాగదాసరి రవి. తదితర పాల్గొన్నారు.

## దళితుల ఆశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్



సూర్య – కడప రూరల్

నగరంలోని రామరాజు పల్లెలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కడప జిల్లా డిస్టిక్ రిజిస్టర్ బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గాలి చంద్ర హాజరై కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామరాజు పల్లి యూత్ ఆధ్వర్యంలో భారీ కటౌట్ ఏర్పాటు చేసి ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఏర్పాటు చేసుకొని గ్రామంలో ప్రజలు పాల్గొనడం అభినందననించదగ్గ విషయం అన్నారు. అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఈ వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి, గుంటి వేణుగోపాల్, వెంకట శివ, కేసి బాదుల్లా సిపిఐ సీనియర్ నాయకులు సావంత్ సుధాకర్ నరసింహులు , ఏఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలరాజు హేతువాద సంఘం నాయకులు సి ఆర్ వి ప్రసాద్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కానగల మునెయ్య జిల్లా నాయకులు పి చంద్రగుప్త యేసు రత్నం , శంకర్ నాయక్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి సుబ్బరాయుడు పాల్గొన్నారు

## వేగం తగ్గించండి ప్రాణాలు కాపాడుకోండి

### - రోడ్డు ప్రమాదం లో నలుగురు మృతి



సూర్య – ఒంటిమిట్ట

అతి వేగంగా వెళుతున్న ఆర్టీసీ బస్సును నంద్యాలకు వెళుతున్న స్కార్పియో డి కొందం తో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందారు. ఘటన వివరాలు పరిశీలిస్తే కడప నుండి తిరుపతికి అతివేగంగావెళుతున్న ఆర్టీసీ బస్సును రాజంపేట వైపు నుండి నంద్యాలకుస్కార్పియో వెళుతున్నప్పుడు ఎదురుగా వచ్చిన ఆర్టీసీని ఢీకొట్టడం జరిగింది అతి వేగముతో కొట్టడం వలన పల్టీలుకొట్టుతూ ఒంటిమిట్ట నుంచి నుంచి పెట్రోలింగ్ వాహనం ను ఢీ కొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో స్కార్పియో నుజ్జు నుజ్జుకావడం ఆర్టీసీ బస్సుకు స్వల్పంగా డామేజ్ జరగడం పెట్రోలింగ్ పోలీసు వాహనం ముందు భాగం కొంత దెబ్బ తినడం జరిగింది ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రమాద స్థలములు చనిపోవడం మరొక వ్యక్తి హాస్పిటల్ ల చనిపోయినారు వీరందరూ నంద్యాల జిల్లా హౌసింగ్ బోర్డ్ కాలనీ చెందినవారుగా సమాచారం.

## వైభవంగా సీతారాముల కళ్యాణం



సూర్య – వీరబల్లి

వీరబల్లి మండలంలోని పెద్దివీడు గ్రామంలోని గ్రందే వాండ్ల పల్లిలోని కోదండ రామస్వామి ఆలయంలో పెద్ద ఎత్తున సీతా రాముల కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.కల్యాణ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు మేడ విజయశేఖర్ రెడ్డి పాల్గొనగ ఆయనకు ఆలయ ధర్మకర్త గ్రంధే శ్రీనివాస్, స్థానిక టిడిపి నాయకుడు కోటగుంట రవి శంకర్ స్వాగతం పలికి కండువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు.అనంతరం నాగరత్నచే హరికథ భాగవత కాల క్షేప కార్యక్రమం నిర్వహించారు.అనంతరం దేవున్ని గ్రామమంతా ఊరేగింపుగా తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మోహన్ నాయక్. గ్రామప్రజలు, నిర్వాహక కమిటీ సభ్యులు, విఆర్డియెస్ సురేంద్రారెడ్డి పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తాం



సూర్య – కడప అర్బన్

అంబేద్కర్ అందరికీ ఆదర్శప్రాయుడు అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ సోమవారం కడప నగరం లోని134వ జయంతిని పురస్కరించుకుని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అలంకానిపల్లి లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేద బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కు టిడిపి కట్టుబడి ఉందన్నారు. పేదల ప్రక్షాన్ని నిలబడేది ఒక తెలుగుదేశం పార్టీనే అని లక్ష్మి రెడ్డి పేర్కొన్నారు.

## వేంపల్లి సిఐ నరసింహులు కలిసిన మండల టీడీపీ నేతలు



సూర్య – వేంపల్లి

వేంపల్లి మండలనికి నియమితులైన సిఐ.నరసింహులును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ ఎండి షబ్బీర్ వేంపల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి కొత్తగా నియమితులైన సిఐ కి శాలువా కప్పి సత్కరించారు. మండలానికి రావడం శుభ పరిమాణం చాలా సంతోషంగా ఉంది అంటూ సిఐ అభినందనలు తెలుపుతూ పార్టీ తరపున మీకు ఎల్లవేళలా సహకరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోటూరు నాగభూషణం మండల మైనారిటీ అధ్యక్షుడు తెలంగాణ వలి మహబూబ్ షరీఫ్ భాస్కర్ ఫయాజ్ డాక్టర్ కరీముల్లా శివ షరీఫ్. తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## వైసిపి పై తప్పుడు ప్రచారాన్ని చేస్తున్న కూటమి ప్రభుత్వం




సూర్య – కడప రూరల్

వక్ఫ్ బోర్డు కు మద్దతు ఇచ్చినట్టు వైసిపి పై కూటమి ప్రవర్త తప్పుడు ప్రచారం చేస్తున్నదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ కార్పోరేటర్లు ఆరోపించారు. వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరి సమావేశంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండించారు. వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని విప్ జారి చేయడం జరిగిందన్నారు. అలాగే ఎంపి మిథున్ రెడ్డి కూడా పార్లమెంటు లో బిల్లును వ్యతిరేకించడం ప్రజలందరు గమనించారని తెలిపారు. రాజ్యసభలో వైవిసుబ్బారెడ్డి కూడా బిల్లును వ్యతిరేకించడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంట్లో కానీ రాజ్యసభలో కానీ ఎక్కడ కూడా పక్క బిల్లుకు అనుకూలంగా ఓటు వేయలేదన్నారు. టిడిపి గవర్నమెంట్ బిల్లుకు మద్దతు ఇచ్చి జీవితంలోనే ఘోరమైన తప్పిదం చేసిందన్నారు . తెలుగు దేశం పార్టీని ఎప్పటికి ముస్లిమ్స్ మరిచిపోరని పేర్కొన్నారు. ఈ సమావేశంలో షంషేర్, షఫీ జిలాని భాష, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



సూర్య – కలకడ

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్, మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన కలకడలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దళిత కుటుంబంలో పుట్టి ఉన్నత స్థాయి చదువులు చదివి భారత రాజ్యాంగాన్ని రూపొందించి నేటికీ పటిష్టంగా ఉండే విధంగా ముందుచూపుతో రూపొందించారని వారు కొనియాడారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాలకుంట శ్రీనివాసులు లోకేశ్వర,గోపాలు మాల మహానాడు నాయకులు రెడ్డి కిరణ్, నటరాజ. వెలుగు రెడ్డప్ప ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.


## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ వాకమల్ల అనంతరెడ్డి




సూర్య – బ్రహ్మంగారిమఠం

కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని నాగిశెట్టి పల్లె గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ వాకమల్ల అనంతరెడ్డి గ్రామ ప్రజల కోరిక మేరకు, పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల దృష్ట్యా, ఓ చలివేంద్రాన్ని సోమవారం నూతనంగా ఏర్పాటు చేసి ప్రారంభించారు.ఈ చలివేంద్రం ద్వారా గ్రామస్థులకు, శీతల నీరు, నీడతో ఉపశమనం కలిగించడమే లక్ష్యంగా ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్ర ప్రారంభ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ అనంతరెడ్డి మాట్లాడుతూ "గ్రామ ప్రజల సౌకర్యం కోసం పంచాయతీ తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని" తెలిపారు. ప్రజల అభివృద్ధే తన ప్రథమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## లక్కిరెడ్డి పల్లెలో భారీ వర్షం



సూర్య – లక్కిరెడ్డిపల్లె

అన్నమయ్య జిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. లక్కిరెడ్డిపల్లి మండలం కున్నోతుల గ్రామం ఎగువ వడ్డేపల్లిలో కురిసిన వర్షానికి ఓ ఇంటి పైకప్పు కూలిపోయింది. ఉదయం నుండి వేడిగాలులో వీయగా... సాయంత్రం వాతావరణం మరి బలమైన ఈదుర గాలులతో కూడిన వర్షం కురిసింది. పలుచోట్ల వడగండ్ల వాన కురిసినట్లు స్థానికులు వాపోయారు.

## స్ఫూర్తి ప్రదాత, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



సూర్య – సంబేపల్లి

బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్ఫూర్తి ప్రదాత, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అటువంటి మహనీయుడి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని మాజీ సర్పంచ్ గోపాల్ దళిత నాయకులు తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్134 జయంతి వేడుకలను సోమవారం సంబేపల్లి సచివాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద అన్నగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడన్నారు .ఆయన ఆలోచనలు భావితరాలకు మార్గదర్శకంగా నిలిచాయన్నారు. సంబేపల్లిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రామరాజు,సర్పంచ్ రామచంద్ర, పంచాయతీ కార్యదర్శి మోహన్ బాబు, దళిత నేతలు జిరాక్స్ రమణ, విజయ్ ,రిటైర్డ్ జవాన్ నరసింహులు, ఆలూరి రమణ , రాయచోటి రమణ తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ అందరివాడు...

### - కడప జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్



సూర్య – కడప కలెక్టరేట్

నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ అని, ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయుడని, కులమతాలకు అతీతంగా ఆయన నిర్మించిన రాజ్యాంగానే ఇప్పుడు అనుసరిస్తున్నామని కడప జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ అభివర్ణించారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలోని డా. బి.ఆర్. అంబెద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు, జేసీ అదితి సింగ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో.. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవ వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నవభారత నిర్మాణంలో డా. బి.ఆర్.అంబేద్కర్ పోషించిన పాత్ర విశేషమైనదన్నారు. ప్రపంచానికే ఆదర్శనీయమైన రాజ్యాంగాన్ని రచించిన ఆయన అపర మేధావి, విద్యావంతులు అని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ త్యాగానికి, కృషికి, మొండి పట్టుదలకు, నిజాయితీకి, నిబద్ధతకు, చిత్తశుద్ధికి, క్రమశిక్షణకు, అకుంఠిత దీక్షాదక్షతకు నిదర్శనం అన్నారు. ఆయన మేధా నిరతికి రెండు చేతులు జోడించి హృదయ పూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. యావత్ ప్రపంచదేశాలు భారత రాజ్యాంగన్ని గౌరవిస్తున్నాయంటే అంబేద్కర్ గారి రాజ్యాంగ రచనా నైపుణ్యం ఎంతటిదో అర్థమవుతోందన్నారు. కులమతాలకు అతీతంగా ఆయన నిర్మించిన రాజ్యాంగాన్ని గౌరవ ప్రదంగా అనుసరిస్తున్నామని, అంత గొప్ప స్ఫూర్తి దాతకు ప్రతి ఒక్కరం ఋణపడి ఉన్నామని అన్నారు. డా. అంబెద్కర్ స్ఫూర్తితో నడుస్తున్న రాజ్యాంగ వ్యవస్థలో ప్రస్తుతం మన దేశం ప్రపంచ ఏకానమీలో 5వ స్థానంలో ఉన్నందుకు గర్వాంగా వుందన్నారు. ప్రస్తుత రోజుల్లో విద్య అనేది ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉందని... విద్యను సద్వినియోగం చేసుకుని, వివేకం పెంచుకుంటే.. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో మరో అంబెద్కర్ గా ఎదగగలరన్నారు. జిల్లాలో పునరుద్దరణలో ఉన్న అంబేద్కర్ భవన్ త్వరలో నిర్వహణలోకి తీసుకురానున్నామన్నారు. అలాగే.. ఎస్సి కార్పొరేషన్ పరిధిలోని దళిత భూముల సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, రాష్ట్ర ఎస్సి ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ మల్లేశ్, జేసీ అదితిసింగ్, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సరస్వతి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

- అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం
- అంబేద్కర్ స్ఫూర్తితో విభజన హామీల సాధనకు పోరాడుదాం
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ



సూర్య – బ్రహ్మంగారిమఠం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ఆయన ఆశయాలు కొనసాగిద్దామని సోమవారం అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బ్రహ్మంగారిమఠం మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, యం.ఆర్.పి.ఎస్ నాయకులు జ్ఞానేశ్వర్ రావు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ చంద్ర శేఖర్, అధ్యాపకులు జగన్ ,పెద్దలు నారాయణ, అంకిరెడ్డి, చలపతి, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజశేఖర్ లు మాట్లాడుతూ నాడు భారత స్వాతంత్రానంతరం రాజ్యాంగ ఫలాలు బడుగు బలహీన వర్గాలు అందరికీ అందాలనే లక్ష్యంతో రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగ ఫలాలు కులమత ప్రాంతాలకతీతంగా అందరికీ సమాన అవకాశాలు అందాలన్నదే ఆయన లక్ష్యమన్నారు. కానీ నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి రాజ్యాంగాన్ని ఇప్పటికే అనేక సవరణల పేరుతో మార్చేసింది అన్నారు. విభజన హామీలైనటువంటి రాష్ట్రానికి ప్రత్యేక హోదా కడప ఉక్కు పరిశ్రమ వంటి చట్టసభల్లో రాజ్యాంగబద్ధంగా రాసుకున్న హామీలు ఇచ్చిన ఇప్పటికి అవి అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఆయన స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని విభజన హామీలు అయినటువంటి కడప ఉక్కు పరిశ్రమలు సాధించుకుందాం అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ అరవింద్, హరి, ఆంథోనీ, మల్లికార్జున తదితరులు, పాల్గొన్నారు.

## అంటరానితనం నిర్మూలనకు అక్షరమనే ఆయుధాన్ని ఎక్కు పెట్టిన దార్శనికుడు అంబేద్కర్ - బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు యుగంధర్



సూర్య – రాయచోటి టౌన్

సమాజంలో అంటరానితనం నిర్మూలనకు అక్షరమనే ఆయుధాన్ని ఎక్కు పెట్టిన దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు అబ్బవరం.యుగంధర్ పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాయచోటి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి, పుష్పగుచ్ఛాలతో ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అబ్బవరం యుగంధర్ మాట్లాడుతూ.. నేడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి జరుపుకుంటున్నామన్నారు. సమాజంలో అంటరానితనం నిర్మూలనకు అక్షరమనే ఆయుధాన్ని ఎక్కు పెట్టిన దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని , నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని అంబేద్కర్ ఆలోచనలు రాబోయే తరాలకు కూడా మార్గదర్శకం, వారిని గుర్తు చేసుకోవడం మనందరి బాధ్యత అన్నారు.న్యాయ వాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన. స్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న ఇండియాలోని అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని యుగంధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి బుసపోగుల ఆంజనేయులు ,రామాపురం బీఎస్పీ నాయకులు వీర పోగు కృష్ణయ్య, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు ప్రియా తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల స్ఫూర్తి ప్రదాత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

### -కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి...



సూర్య – పోరుమామిళ్ల

పీడిత వర్గాల హక్కుల స్ఫూర్తి ప్రదాత. భరత జాతి ముద్దుబిడ్డ,నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి అన్నారు. పోరుమామిళ్ల మండలంలో అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం.బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం అంటరానితనం సామాజిక వివక్షతల నిర్మూలనకై తన జీవితాంతం పోరాడిన విప్లవ యోధుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతి నాయకుడు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సమితి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## స్నేహ సౌరభం పూర్వ విద్యార్థుల సమ్మేళనము




సూర్య – లింగాల

లింగాల మన్నారు కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 1983లో 10వ తరగతి చదివిన విద్యార్థులు కలుసుకొని వారి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు దాదాపు 32 సంవత్సరాల తర్వాత వారు ఒకరినొకరు కలుసుకొని వారీ గురువులను స్మరించుకుంటూ పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు ఇందులో కేశవరెడ్డి చెన్నకేశవులు కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ ఆదర్శంమన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్

సూర్య – జీలుగుమిల్లి

ప్రతి ఒక్కరికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శమని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ లు అన్నారు. సోమవారం జీలుగుమిల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంబేద్కర్ యూత్ సభ్యులు జగదాంబ సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పువ్వులు జల్లుతూ స్వాగతం పలుకుతూ తీసుకువచ్చారు. విగ్రహానికి పూలమాలవేసి, కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ జ్ఞాని, నవయుగ వైతాళికుడు, చరిత్ర మార్చిన మహోన్నత వ్యక్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందిన నాయకుడని అన్నారు. నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని, ఆయన ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. జగదాంబ నాలుగు రోడ్ల కూడలిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలని యూత్ నాయకుడు తలారి సతీష్ కోరగా దానికి సానుకూలంగా స్పందించడంతో యూత్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఏలూరు జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాదు, జీలుగుమిల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకువల్లి సాయి, నాలి శ్రీను ఉపాధ్యాయ సంఘ నాయకులు కందుల ప్రకాష్, మాజీ జెడ్పిటిసి బి రాజబాబు, మాజీ ఉపసర్పంచ్ బొంతు రవితేజ, రామన్నపాలెం గ్రామ పెద్ద బొంతు వెంకటేశ్వరరావు, అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నందిగామలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ ఆశయాలను అమలు చేయడమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### - మొండితోక జగన్మోహనరావు

సూర్య నందిగామ:

స్థానిక నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నందిగామ మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం గాంధీ సెంటర్, ముక్కపాటి నగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు మరియు నందిగామ గాంధీ సెంటర్లో బహుజన్ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకలు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి దిక్సూచి అని, వివక్షకు గురైన అణగారిన వర్గాలను ఉన్నత స్థితిలో నిలిపిన మహోన్నత శక్తి అని అన్నారు అంబేద్కర్ , ఒక జాతికి వర్గానికి చెందిన వ్యక్తి కాదని, అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ సామాజిక న్యాయంతో సామాజిక అసమానతలు లేని భారతదేశాన్ని నిర్మించడం కోసం రాజ్యాంగాన్ని లిఖించారని పేర్కొన్నారు భారతదేశంలో ఎవరికి దక్కని అరుదైన గౌరవం ప్రపంచ ప్రఖ్యాత కొలంబియా విశ్వవిద్యాలయంలో ఆయన



విగ్రహాన్ని ప్రతిష్టించారని గుర్తుచేశారుప్రపంచమే గుర్తించిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన గొప్పతనాన్ని కొనియాడారు అంబేద్కర్ ఆశయాలను సాధించడంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందుంటారని, గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలకు అండగా నిలిచారు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభ్యుదయవాదులు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## భారతీయ సమాజానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయం

### - ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

సూర్య జగ్గయ్యపేట:



రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణంలో క్రిస్టియన్ పేట లో బలుసుపాడు మెయిన్ రోడ్డు లో అంబేద్కర్ విగ్రహానికి, క్రిస్టియన్ పేట ఇందిరా కాలనీలో గల అంబేద్కర్ విగ్రహానికి మరియు సాయిబాబా గుడి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులు తో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుంది అని అన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘం అన్నారు దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని అన్నారు అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మరియు వివిధ హోదాలలో ఉన్న ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి అంబేద్కర్ అందించిన సేవలు నిరుపమానం

### - పుట్టినరోజు వేడుకలలో శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్

సూర్య ప్రతినిధి కృత్తివెన్ను



కృత్తివెన్ను మండలం సంఘమూడి చిన్న గట్టు గ్రామంలో జై భీమ్ ఆర్మీ కమిటీ యువత ఆధ్వర్యంలో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత , బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుంది. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ గారి కృషి అమోఘం. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం. అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఒడుగు తులసిరావు, డిసీ చైర్మన్ నెక్కంటి విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య, జిల్లా కార్యదర్శి కూనసాని చిన్న, అర్జ నగేష్, అంగర్ రంగనాథ్, చలపాటి ప్రసాద్, కూనసాని శ్రీను, అశోక్, పెదబాబు, కూటమి నాయకులు జై భీమ్ కమిటీ పెద్దలు యువత పాల్గొన్నారు.

## బహుజన సేవా సమితి జిల్లా అధ్యక్షులు ప్రత్తిపాటి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

సూర్య నందిగామ:

నందిగామ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు బహుజన సేవా సమితి జిల్లా అధ్యక్షులు ప్రత్తిపాటి సూర్యం ఆధ్వర్యంలో స్థానిక నందిగామ గాంధీ సెంటర్ లో డా. బి. ఆర్. అంబేద్కర్ 134వ, జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి స్నేహాక్లబ్ జిల్లా గవర్నర్ కే.జెడ్. ఎస్. కుమార్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిదులుగా మాజీ శాసన సభ్యులు మొండితోక జగన్మోహన్ రావు మరియు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు లు పాల్గొన్నారు ముందుగా నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు ఈ సందర్భంగాముఖ్య అతిధి జగన్ మోహనరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి దిక్సూచి అని, వివక్షకు గురైన అణగారిన వర్గాలను ఉన్నత స్థితిలో నిలిపిన మహోన్నత శక్తి అని అన్నారు అంబేద్కర్ , ఒక జాతికి వర్గానికి చెందిన వ్యక్తి కాదని, అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ సామాజిక న్యాయంతో సామాజిక అసమానతలు లేని సమతా సమాజాన్ని నిర్మించడం కోసం ఆయన రాజ్యాంగం రాశారని ఆయన తెలిపారు మరో ముఖ్య అతిథి పుష్పరాజు మాట్లాడుతూ సామాజిక,ఆర్థిక వ్యత్యాసాలు లేని సమసమాజన్ని ఆయన కోరుకున్నారని,పేద వర్గాలకు వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాజ్యాధికారంలో వాటా దక్కినప్పుడే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని



భావించారనీ ఆ యన ఆశించిన విధంగా రాజ్యాధికారాన్ని దక్కించుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు కృషిచేయాలనీ కోరారు చివరిగా స్థానిక బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి,సేవాసమితి సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ముతావలి మొహమ్మద్ ఖాజా మొహిద్దీన్, బహుజన సేవా సమితి గౌరవ సలహాదారు కోట దేవదాసు, విశ్రాంత ఉపాధ్యాయ సంఘ నాయకులు పెసరమల్లి శేఖర్ రావు,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు నర్సయ్య, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మన్నం ఏసుదాసు, కె. ప్రభుదాస్, ఫోరమ్ ఫర్ డెమోక్రసీ వ్యవస్థాపకులు కె. హనుమంతరావు అభ్యుదయవాదులు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### - ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సౌమ్య

సూర్య నందిగామ:

నందిగామ సోమవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నందు, నందిగామ పట్టణం 9వ వార్డు ముక్కపాటి కాలనీ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ సెల్ నేతలు మరియు కూటమి నేతలతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ని తెలియజేస్తూ ఈనాడు మనము ఇటువంటి ఉన్నత స్థానంలో ఉండటానికి కారణం ఆ మహనీయుడేనని అంతటి మహోన్నత వ్యక్తికి ఘన నివాళులు అర్పించారు.



## జనసేన ఆధ్వర్యంలో ఘనంగా బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

సూర్య –గన్నవరం

గన్నవరంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు ఆధ్వర్యంలో బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జనసేన నాయకులు, గన్నవరం మార్కెట్ యార్డు చైర్మన్ గరికపాటి శివశంకర్ దళిత సంఘాల నేతలతో నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా పేద, మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతగా డా. బిఆర్.అంబేద్కర్ నిలిచారన్నారు. మనం స్వేచ్ఛగా



సమానత్వంగా కలిసిమెలిసి ఉన్నామంటే ఆ మహానుభావుడు రాసిన రాజ్యాంగమే కారణం అన్నారు. ఆ మహానుభావుడుకీ నివాళులు అర్పించి స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు.అందరూ కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, దళిత నాయుకులు అమల్ దాస్, అడ్వకెట్స్ సోమేశ్వరరావు, విమల్, చందు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ (తాతయ్య)




సూర్య జగ్గయ్యపేట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన , అగ్ని మాపక సేవల శాఖ వారి ఆధ్వ ర్యంలో ఈనెల 14 నుండి 20 వరకు జరిగే అగ్నిమాపక వారోత్స వాలలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలో ఫైర్ స్టేషన్లో ఏర్పాటుచేసిన అగ్నిమాపక వారోత్సవాలలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు పాల్గొని రిబ్బన్ కటింగ్ చేసి, జండా ఊపి వారోత్సవాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తమ్మిశెట్టి రాజీవ్ కుమార్ ని పరామర్శించిన డాక్టర్ జగన్మోహన్ రావు


సూర్య నందిగామ:



వీరులపాడు మండల కేంద్రం జుజ్జురూ గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ్మిశెట్టి రాజీవ్ కుమార్ గతకొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు

సూర్య నూజివీడు



అఖిల భారత విద్యార్థి సమాఖ్య “ ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం రోజున చాట్రాయి మండలం, జనార్ధన వరం గ్రామంలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరుగుతుంది, ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివ కుమార్ మాట్లాడుతూ బలహీనవర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడినటువంటి మహనీయులు అంబేద్కర్ ఆశయాలతో ముందుకు నడుస్తూ విద్యార్థుల హక్కులకై నిరంతరం కృషిచేసి పోరాడతామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో దుబ్బాకు.సన్నీ, లవ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## కేసరపల్లిలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు


సూర్యప్రతినిధి–గన్నవరం



గన్నవరం మండలం కేసరిపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేసరపల్లి హరిజనవాడలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గన్నవరం వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి, గ్రామ సర్పంచ్ చేబ్రోలు లక్ష్మీమౌనిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ప్రతిదానిలో సమాన హక్కు కల్పించాలని అంబేద్కర్ పోరాటం వలనే సాధ్యం అయ్యిందని అన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. రాజ్యాంగం రచించి అందరికి సమాన హక్కులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

సూర్య తాడేపల్లి:



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సమాన విలువలు ఉండాలనే ఆకాంక్షతో సమానత్వపు హక్కు సాధనకు అంబేద్కర్ చేసిన కృషి మానవజాతి మనుగడ ఉన్నంతవరకు మరువలేదని తెలిపారు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశ అభివృద్ధి అని చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన స్ఫూర్తితోనే ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పదవీకాలంలో బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. బాబా సాహెబ్ ఆలోచనలతో, రాజ్యాంగ విలువలకు అనుగుణంగా పాలన చేసిన ముఖ్యమంత్రి నవయుగ అంబేద్కర్ వైయస్ జగన్ అని కొనియాడారు. జీసస్ క్రిస్ట్ జన్మదినం తర్వాత ప్రపంచ దేశాలు మొత్తం జన్మదిన (జయంతి) వేడుకలు నిర్వహించే గొప్ప మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు, తదితరులు పాల్గొన్నారు ...

## ఘనంగా అంబేద్కర్ జయంతి

జీలుగుమిల్లి. సూర్య



జీలుగుమిల్లి మండలంలో అంకం పాలెం గ్రామంలోని తెలుగు దేశం నాయకులు ఎంపీ టీసీ నాలి శ్రీను ముఖ్య అధితి గా పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన అంబేద్కర్ ఫోటోని పూలమాలతో అలంకరించి ఆయన సేవలు కొనియాడారు. సర్పంచ్ బుద్ధా జగ్గారావు, నాగరాజు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



సూర్యప్రతినిధి–గన్నవరం

దేశంలోని ప్రతి మనిషికి సమాన అవకాశాలు రాజ్యాంగం ద్వారా కల్పించి పరిపాలనలో పౌరులందరినీ భాగస్వామ్యం చేసి దేశ అభివృద్ధికి చెందడానికి ఎంతో తోడ్పాటు అందించిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ గన్నవరం నియోజకవర్గ ఇన్చార్జ్ మంద వేణు మాదిగ అన్నారు. విజయవాడ రూరల్ నున్న గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండలం ఎంఎస్పి ఇన్చార్జ్ చిల్లిమంత కోటేశ్వరరావు మాదిగ, గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తగరం సుబ్బారావు మాదిగ, ఉపాధ్యక్షులు తగరం కుమార్ మాదిగ, వార్డు సభ్యులు ప్రతిపాటి సుందరయ్య, జెడ్పిహెచ్ స్కూల్ చైర్మన్ గడ్డం ఏబు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఉయ్యూరు రాజశేఖర్, జూనపూడి కృష్ణ, గడ్డం సుధాకర్, పరస చైతన్య, తగరం విజయకుమార్, కాటూరి నాగరాజు, గుడ్డేటి రాజేష్, గడ్డం ప్రవీణ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## మహిళా కార్యకర్త రత్నమ్మను పరామర్శించిన లక్ష్మీప్రసాద్ రెడ్డి

సూర్య – లక్కిరెడ్డిపల్లి



రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లె మండలం, దప్పేపల్లి గ్రామం, వీరారెడ్డిగారిపల్లి టీడీపీ మహిళా కార్యకర్త రత్నమ్మ భర్త ఈ మధ్యకాలంలో మృతి చెందారు. దీంతో సోమవారం రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రత్నమ్మ భర్త చనిపోవడం చాలా బాధాకరమని రత్నమ్మకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటూ, పార్టీ సహాయ సహకారాలు ఉంటాయని ఆమెకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు

**కరపత్రాలను ఆవిష్కరించిన ఆర్టీసీ డీఎం నిరంజన్,ఏం.వి.ఐ శేఖర్ రావు - అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అధికారులు**

సూర్య - పోరుమామిళ్ల

అగ్నిమాపక వారోత్సవాలను సోమవారం బద్వేల్ అగ్నిమాపక కేంద్రంలో ఫైర్ ఆఫీసర్ చంద్రుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ ఆర్టిసి డిపో మేనేజర్ నిరంజన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు హాజరయ్యారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా వేసవికాలంలో అగ్నిప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తూ ఉంటాయని ఏదైనా అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే నిర్లక్ష్యం వహించకుండా స్థానిక అగ్నిమాపక సిబ్బంది కార్యాలయానికి ఫోన్ చేస్తే ప్రమాదాలను అరికట్టేందుకు సిబ్బంది ఎల్లవేళల అందుబాటులో ఉంటారన్నారు. అగ్ని ప్రమాదాలపై ప్రతి సంవత్సరం వారోత్సవాలను నిర్వహించి ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందన్నారు.అగ్ని ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



## బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సమసమాజ స్థాపికుడు అంబేద్కర్

సూర్య - సుండుపల్లి



భారత రాజ్యాంగ నిర్మాత న్యాయ కోవిదుడు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెస్ పి జాతీయ నాయకులు నరేంద్రబాబు మాదిగ. ఎమ్మెస్ పి రాష్ట్ర నాయకులు పల్లం నాగేంద్ర లు తెలిపారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటంతో ప్రధాన కూడలిలో డప్పు వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ జాతికి చేసిన సేవలు కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో నడవాలని, అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం అనే కలను నిజం చేసి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశానికి రాజ్యాంగం అందించిన భారత వాని బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాతయ్య మాదిగ. నాగరాజు మాదిగ. డిబి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వీర నాగయ్య. రెడ్డయ్య. నాగేష్. బొమ్మల చంద్ర. వెంకటయ్య.పలు ప్రజా సంఘ నాయకులు.దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శివరామ నాయుడు ప్రసాదరాజు మాజీ ఎంపిటిసి బాబు మస్తాన్ చంద్రమౌళి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు అంబేద్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ రాజంపేట ఇన్చార్జి జగదీష్ స్వామి మండల అధ్యక్షుడు రమణా గౌడ్ ఉపాధ్యక్షుడు రెడ్డయ్య చారి పూలమాలు వేసి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు

## భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కావాలని నినదించిన దేశభక్తుడు అంబేద్కర్

సూర్య - కడప అర్బన్



బ్రిటీష్ పాలకుల నుండి భారతీయులకు స్వేచ్ఛ స్వాతంత్రం కావాలని మొదటి రౌండ్ టేబుల్ సమావేశంలో తెల్లదొరలు ఎదిరించిన గొప్పదేశ భక్తుడు బిఆర్.అంబేద్కర్ ప్రపంచంలో అత్యంత విద్యావంతుడుగా కీర్తిఘడించి న మహనీయుడు బిఆర్అంబేద్కర్ అని టీడీపీ జిల్లా అదికార ప్రతినిది ఆమూరి బాలదాసు తెలిపారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కడప పాతజైల్ లోని ప్రభుత్వ బాలుర పరిశీలన విభాగం వసతి గృహంలో వివిద కుల సంఘాల నాయకులు విద్యార్థులు సమక్షంలోమాజి సైనికుడు ఆవుల దుర్గ ప్రసాద్ యాదవ్ ఆద్వర్యంలోఅంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జియన్ కాలేజ్ రాజారత్నం ఐజాక్ పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చాలని చదువు ద్వారా కులమతాలు అంతరిస్తాయని తెలిపారు. ముఖ్య అతిథిగా ఆమూరి పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ దేశభక్తి విద్యాసంస్కరణలు జాతి ప్రజలకు కీర్తి కిరీటలనీయన్నారు. అనంతరం చిత్ర పటానికి పూల మాలవేచి కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి అనంతరం సహపంక్తి బోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సూపరింటెంట్ వీరయ్య మాన్నూరు అక్బర్ చీకటి చార్లెస్ అడ్వకేట్ లింగాల శివశంకర్ రెడ్డి నిర్వాహకులు ఆవులదుర్గ ప్రసాద్ యాదవ్ కొండ సుబ్బయ్య మీకలదేవ. జయశేఖర్ హ్యూమన్ రైట్స్ వెంకటరమణ నాడేళ్ళద స్తగిరి అజ్మతుల్ల బాబయ్య అల్లూరుజోసప్ప ఎంఆర్పిఎస్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

సూర్య - కడప అర్బన్



అంబేద్కర్ ఆశ సాధనలో సమానత్వం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి పిలుపునిచ్చారు. సోమవారం డా.బి.ఆర్. అంబేడ్కర్ 134వ జయంతి సందర్భంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కడప ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. విజయజ్యోతి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తరువాత, జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో డా. అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి ఆయన స్మృతులను గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ ఆశయాలు,సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం, భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పాత్రను ప్రతిఒక్కరూ గుర్తుచేసుకుంటూ, సమాజంలో సమానత్వాన్ని స్థాపించేందుకు అందరం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కడప అసెంబ్లీ సమన్వయకర్త బండి జకరయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, మూరతోటి విజయకుమార్, మామిళ్ళ బాబు, రహమతుల్లా ఖాన్, ముబారక్ భాషా, రఫీ ఖాన్, చిన్న కుల్లాయప్ప, సంజయకాంత, పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్

సూర్య - జమ్మలమడుగు



భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, దార్శనికుడు భారతరత్న డాక్టర్ అంబేద్కర్134 వ జయంతి సందర్భంగా వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగు పట్టణం పాత బస్టాండ్ కూడలి లోని అంబేద్కర్ విగ్రహానికి బడుగు బలహీన మైనారిటీ సోదరులతో కలిసి పూలమాల వేసి బడుగు బలహీన మైనారిటీ ల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేసిన బడిగించల చంద్రమౌళి వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి (చేనేత విభాగం) జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ మంగదొడ్డి సింగరయ్య,10 వ వార్డు కౌన్సిలర్ సలోమి కిరణ్ కుమార్, చేనేత నాయకులు బాలకృష్ణ ఆచారి,సిలివేరి శివ, తిప్పాపతిని శ్రీ నాథుడు, అచ్చు కట్ల చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుచూ బీసీ లకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని,ఏపీ లో సమగ్ర కుల జనగణన చేపట్టాలని, స్థానిక సంస్థలలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## శ్రీ చౌడేశ్వరీ దేవి వల్లే జగత్తు బ్రహ్మాండం

సూర్య - కడప రూరల్



శ్రీ చౌడేశ్వరి దేవి కృపాకటాక్షముల వల్లే జగత్తు బ్రహ్మాండంగా, ఆరోగ్యంగా సంపన్నంగా ఉందని శ్రీ మత్ పెద్ద అహోబిల క్షేత్ర తొగటవీర క్షత్రియ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షులు పల్లా శేషయ్య కొనియాడారు. రచయిత చౌ డం.సూరిబాబు రూపొందించిన అమ్మ చౌడమ్మ ఆల్బమ్ ఆధ్యాత్మిక పాటను సోమవారం ప్రెస్ క్లబ్లో జరిగిన కార్యక్రమంలో పల్లా శేషయ్య, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్ సంగినాదం ఆంజనేయులు, రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పు శంకర్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు .నాగరాజు, డాక్టర్ బండారు శ్రీనివాసులు, డాక్టర్ పట్టెం ప్రత్యూష, డాక్టర్ ముప్పూరివెంకటేశ్వరరావు, ప్రభులేటి శివాంజనేయ లు ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పల్లా శేషయ్య మాట్లాడుతూ అన్నీ కూడా ఒక నియమంగా, సుస్థిరంగా జరుగుతూ ఉన్నాయంటే ఆదిశక్తి అయిన శ్రీ చౌడేశ్వరి దేవి కృప వల్లనే సాధ్యమైందన్నారు అనంతరం అతిధులకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి ప్రభాకర్, కళ్యా సుధాకర్, పల్లా మురళీ కృష్ణయ్య, గంజికుంట ఈశ్వరయ్య, దర్శకులు జాకట రమేష్, సంగీత దర్శకులు సిహెచ్. బాబు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం

సూర్య - రాజంపేట అర్బన్



రాజంపేట, శ్రీరామనవమి ఉత్సవాల భాగంగా సోమవారం రాజంపేట పట్టణం కొలిమిది శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో వైభవంగా సీతారాముల కల్యాణాన్ని నిర్వహించారు. వేద పండితులు ముందుగా స్వామివారిని ప్రత్యేక అలంకరణలు కొలువు గెలిచి నివేదికపై కూర్చోబెట్టి మంత్రోచ్చరణాలు మంగళ వాయిద్యాలన సంప్రదాయ బద్ధంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారి కళ్యాణి కనులారా భక్తిశ్రద్ధలతో తిలకించి పరవశించారు. కళ్యాణ అనంతరం భక్తులం దరికీ తీర్థ అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొలిమి వీధి ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజుల గురువాయిపల్లె లో గౌరీశంకర స్వామి, చౌడేశ్వరీదేవి విగ్రహాప్రతిష్ఠ

సూర్య - ముద్దనూరు



మండలంలోని రాజుల గురువాయిపల్లె గ్రామంలో సోమవారం ఉదయం జరిగిన శ్రీగౌరీశంకర స్వామి, చౌడేశ్వరీ దేవి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమానికి రాజుల గురువాయిపల్లె గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు బీజేపి మండల నాయకులు డాక్టర్ కటికరెడ్డి మధుసుదన్ రెడ్డి, కుమారుడు కటికరెడ్డి గుణవంత్ రెడ్డి గౌరీశంకర స్వామి, చౌడేశ్వరీ దేవి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని ప్రతేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ఎద్దుల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారి ఆశీర్వాదం పొందారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రాజుల సురేంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్ శివశంకర్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి,సుధాకర్ రెడ్డి రామనాథ్ రెడ్డి,బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే



సూర్య - మైదుకూరు

మైదుకూరు నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షులు ఎద్దుల వసంత్, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఉబ్బరపు సురేష్ వారి సమక్షం లో డా బి ఆర్ అంబేద్కరే వారి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ కడప రోడ్డు పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్నటువంటి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చే జరిగింది.ఇందులో కడప జిల్లా అధ్యక్షులు చెవుల తిరుపాల్ అధికారప్రతినిది రాజశేఖర్ పాల్గొన్నారు. మైదుకూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్యామ్, ఉపాధ్యక్షులు పవన్, సునీల్, మండల అధ్యక్షులు జె.ఓబులేష్ దువ్వూరు మండల అధ్యక్షులు వినోద్ ట్రెజరర్ ఓబులేష్,నాయకులు ధవనం శీను, నాగులరపు శేఖర్ ఉప్పల పాటి కుమార్, పిల్లి సుబ్బయ్య,శంకర్,రాజేష్ పాల్గొన్నారు.

## భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఘన నివాళులు

సూర్య - కడప రూరల్

భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కడప నగరం అంబేద్కర్ నగర్ లోని ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం కార్యాలయంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కైపు రామాంజనేయులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రాసి సమ సమాజానికి దారి చూపిన భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఆర్ సుబ్బరాయుడు, కోకన్వీనర్ సి. బాబు, పసుపుల మనోహర్, లక్కీ ప్రసాద్, కొమ్ము శ్రీనివాసులు, వివేకానంద గౌరీ శంకర్, కైపు సురేష్ తదితరులు పాల్గొని ఆ మహనీయునికి నివాళులర్పించారు.



## ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చెయ్యాలి

### - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

సూర్య - ఏర్పేడు



సీతారామపేట నందు వున్న అంబేద్కర్ విగ్రహం వద్ద 134 వ అంబేద్కర్ జయంతి వేడుకలు అంబేద్కర్ వారసులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ యొక్క ఔన్నత్యాన్ని తెలియజేస్తూ ఆయన జయంతి సందర్భంగా ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ,అలాగే నీటి సమస్య లేకుండా గ్రామంలో నీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేస్తున్నామని ,త్వరలో నీటి సమస్యలకు పరిష్కారం చూపించి నీటి కొరతను అరికడతమని హామీ ఇచ్చారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో వృద్ధులు పిల్లలు వయోవృద్ధులు ఎండలకు తగిన జాగ్రత్తలు తీసుకొని వడదెబ్బ బారిన పడకుండా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని సంఘ సభ్యులు శ్రీవరం చలపతిరావు, ఎన్ ప్రసాద్, వి ప్రసాద్, శ్రీవరం చంద్రమోహన్, శ్రీవరం సునీల్ విలేకరి ప్రసాద్ మరియు సభ్యులు గ్రామస్తులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు.

## సమతా సైనికు దళ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

సూర్య - దక్కిలి



తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం దక్కిలి మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి,అంబేద్కర్ నినాదాలు కొనియాడుతూ జై భీమ్ జై భీమ్ అంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నందు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సమతా సైనిక్ దళ్ వెంకటగిరి నియోజకవర్గం నాయకులు కొరముట్ల కృష్ణ మాట్లాడుతూ ఆర్థిక వృత్తగా,రాజకీయ వృత్తగా,సామాజిక సంస్కర్తగా,రాజ్యాంగ నిర్మాతగా, భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దక్కిలి మండలం ఆర్ఎంపి డాక్టర్ వెంకటరమణ, అభిరామ్, పర్చూరు రమేష్,అనిల్, కృష్ణయ్య,ప్రసన్న కుమార్,ఏడిపిఎస్ మధు, నావూరు వెంకటేశ్వర్లు,దక్కిలి ప్రసాద్, చలపతి,సుబ్బారావు,ప్రసాద్, డేవిడ్,ప్రవీణ్,ఆదినారాయణ, వెంకటేష్,వర్ధన్,మన్ను,లోకేష్,శంకర్, తదితరులు పాల్గొన్నారు

## సోము సముద్రంలో ఘనంగా బాబా సాహెబ్ జన్మదిన వేడుకలు

### -భారీ ఊరేగింపుతో కొత్తగుంట వరకు ర్యాలీ

సూర్య - చిట్టామూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం కోగిలి పంచాయతీ పరిధిలోగల సోము సముద్ర అగ్రహారంలో సోమవారం ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేకును కట్ చేశారు. గజ మాలలతో పుష్పాలంకరణతో అంబేద్కర్ కాంచ విగ్రహాన్ని పలు గ్రామాలలో ఊరేగింపుగా నిర్వహించారు, అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిట్టమూరు ఎస్సై చిన బలరామయ్య, మండల అభివృద్ధి అధికారి మనోహర్ గౌడ్, హాంకాంగ్ కంపెనీ పిఆర్ఓ నాగూర్ బాబు, పోలయ్య, విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వేల సంవత్సరాలుగా బానిసలుగా కుక్కల కంటే హీనంగా జీవితాలను అనుభవిస్తున్న కోట్లాది మంది బహుజనల బానిసత్వ సంకెళ్లు తెంపిన ధీరుడు, మహానుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఈ దేశంలో మన ప్రజలను అజ్ఞానంలో, అంధకారంలో, బానిసత్వంలో, భయంలోకి నెట్టివేసిన దోపిడీ కులాలను ఎదిరించి వారి ఆధిపత్యాన్ని కూలదోయడానికి మన ప్రజలను అజ్ఞానం నుంచి జ్ఞానంలోనికి, అంధకారంలోకి వెలుగులోనికి, బానిసత్వం నుంచి స్వేచ్ఛ లోనికి, భయం నుండి సాహసములోనికి తీసుకొచ్చి బహుజనుల బతుకులకి బంగారు బాటలు వేసిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను మనం కొనసాగించాలని ఆయన కన్న కల నెరవేర్చడం కోసం అందరం కృషి చేయాలని వారన్నారు. అనంతరం చిట్టమూరు దళితవాడ మీదగా చిట్టమూరు పురవీధుల్లో ఊరేగింపు జరిపి కొత్తగుంట కూడలిలో భారీ కేకును కట్ చేసి బాణ సంచా వేడుకలతో మేల, తాళాలతో అంబేద్కర్ జన్మదిన వేడుకలు సందర్భంగా నినాదాలు చేస్తూ ప్రయాణికులకు చాక్లెట్లు కేక్ లు పంచిపెట్టారు. అనంతరం మధ్యాహ్నం సోము సముద్ర అగ్రహారంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ప్రజలు భారీగా తరలివచ్చారు, ఈ కార్యక్రమం నిర్వహించిన అంబేద్కర్ యువతను ప్రశంసలతో కొనియాడారు...

## రాజుల కండ్రిగలో ఘనంగా అంబేద్కర్ జయంతి

సూర్య - కేవీబిపురం



మండలంలోని రాజుల కండ్రిగలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దళిత నేత (బీఎస్పీ ) ఇంచార్జ్ పరశురాముడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పరశురాముడు మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ గారు దళితుల ఉన్నతీకరణ కోసం చేసిన మహత్తర కృషి, సమాజంలో సమానత్వం కోసం చేసిన పోరాటాలు ఎప్పటికీ గుర్తించాల్సినవే. అంబేద్కర్ గారి సిద్ధాంతాలు మమ్మల్ని మార్పు తీసుకురావడానికి ప్రేరేపిస్తున్నాయి. మనం ఆయన ఆశయాలను అమలు చేయాలని ప్రతి ఒక్కరికీ నేను పిలుపునిస్తాను," అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంగం నాయకులు థామస్, రవిచంద్ర, గిరి, నాగరాజు, దళిత వాడ, అరుంధతి వాడ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ గారి జీవిత వృత్తాంతాన్ని, ఆయన ధార్మికత, విద్యా ప్రాధాన్యత, సామాజిక న్యాయ పోరాటం గురించి వివరించారు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ మార్గనిర్దేశంలో సమాజంలో మరింత మార్పు తీసుకురావడంలో నిబద్ధత వ్యక్తం చేశారు.

## అడవి కోడింబేడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ

సూర్య - పిచ్చాటూరు :



మండలం లోని అడవి కోడింబేడు దళిత వాడాలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా అంబేద్కర్ నూతన విగ్రహా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు పెద్దలు సంయుక్తంగా పాల్గొని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించారు. గ్రామ యువకులు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సిద్ధాంతాలపై ప్రత్యేక చర్చలు నిర్వహించారు. యువత నాయకత్వంతో, కార్యక్రమం మరింత ఉత్సాహంగా సాగింది. మహిళలు కూడా ఈ కార్యక్రమంలో ముఖ్యమైన పాత్ర పోషించారు, సమాన హక్కుల పోరాటంలో తమ బాధ్యతను తెలియజేస్తూ, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సంకల్పించారు. విగ్రహా ఆవిష్కరణ అనంతరం, గ్రామంలో మధ్యాహ్నం అన్నదానం కూడా ఏర్పాటు చేశారు. పేదరికంపై పోరాటం, సమానత్వం మరియు న్యాయంపై అంబేద్కర్ గారి సిద్ధాంతాలను ప్రచారం చేస్తూ, ఈ కార్యక్రమం గ్రామ ప్రజలలో ఒక కొత్త చైతన్యాన్ని ప్రారంభించింది. గ్రామంలో జరిగిన ఈ విశేష కార్యక్రమం, అంబేద్కర్ ఆలోచనలపై ప్రజల దృష్టిని మరింత కేంద్రీకరించి, యువత, మహిళల సంకల్పంతో సమాజంలో పాజిటివ్ మార్పు తీసుకురావడానికి తోడ్పడినట్లు పేర్కొనవచ్చు.

# ఎస్సై భక్తవత్సలం చే ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సూర్య – సంబేపల్లి

సంబేపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ భక్తవత్సలం తన సిబ్బందితో కలిసి బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భక్తవత్సలం మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజంలో అంటరానితనం నిర్మూలనకు అక్షరమనే ఆయుధాన్ని ఎక్కిపెట్టి న దార్శనీకుడని పేర్కొన్నారు. నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడన్నారు. తన ఆలోచనలు రాబోయే తరాలకు కూడా మార్గదర్శకం అనే వారిని గుర్తు చేసుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా సామాజిక సంస్కర్తగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. దళితుల మహిళల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడన్నారు. వెనుకబడిన కులాల వర్గాలకు సైతం న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు సర్వసత్తాక సౌరభౌమాధికారాన్ని దక్కించుకునేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని, ఆయన ఆశయాల స్ఫూర్తిగా చేసుకొని విధుల్లో పునరాగంకితం అవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో విధుల్లో పునరంకితమవుదాం

## - జిల్లా ఎస్పీ ఇజి అశోక్ కుమార్

సూర్య క్రైమ్ – కడప



అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో విధుల్లో పునరంకితమవుదామని జిల్లా ఎస్పీ ఇజి అశోక్ కుమార్ సూచించారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం కడప జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ప్రజాస్వామ్య, సమానత్వ సూత్రాలపై ఆధారపడిన భారత్ కు బలమైన పునాదులు వేశారన్నారు. డా.అంబేద్కర్ బాల్యంలో తీవ్రమైన వివక్షను ఎదుర్కొన్నారని, అయినప్పటికీ అకుంఠిత దీక్ష, పట్టుదలతో ఉన్నత విద్య అభ్యసించారన్నారు. కొలంబియా విశ్వ విద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి డాక్టరేట్ పట్టాలు పొందారన్నారు.అప్పటి కాలంలో అత్యున్నత విద్యను అభ్యసించిన అతి కొద్ది భారతీయుల్లో ఆయన ఒకరు. బహుజన హితాయ, బహుజన సుఖాయ" అనే తత్వంతో ఆయన బహుళ సంస్కరణలను అమలు చేశారని జిల్లా ఎస్పీ తెలిపారు. అంబేద్కర్ ఆలోచనలు రాబోయే తరాలకు కూడా మార్గదర్శకమని, దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. అంటరానితనం, అస్పృశ్యత, సామాజిక అసమానతలు పోగొట్టిన మహోన్నతమైన వ్యక్తిగా అభివర్ణించారు. రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు దిశానిర్ధేశకుడిగా చరిత్రలో నిలిచారని స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం అవుదామని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎ.ఆర్ డి.ఎస్పీ కె.శ్రీనివాసరావు, ఆర్.ఐలు ఆనంద్, వీరేష్, శ్రీశైల రెడ్డి, టైటాస్, శివరాముడు, ఆర్.ఎస్.ఐలు, పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, ఈ.సి మెంబర్ ఏప్రిన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

# వైసీపీ ఒక ఫేక్ పార్టీ

- పొన్నెకల్లులో కార్యకర్తలతో సీఎం బాబు సమావేశం - పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం
- ప్రజామోదం ఉన్నవారికే పదవులు - సీఎం చంద్రబాబు

సూర్య – తాడికొండ



తెలుగుదేశం పార్టీలో ఏ నాయకుడికైనా పదవులు, బాధ్యతలు దక్కాలంటే క్షేత్రస్థాయిలో ప్రజలు, కార్యకర్తల ఆమోదం తప్పనిసరి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల మన్ననలు పొందని నేతలకు పార్టీలో స్థానం ఉండదని తేల్చిచెప్పారు. తాడికొండ నియోజకవర్గంలోని పొన్నెకల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. రానున్న కాలంలో పార్టీ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారికే సముచిత స్థానం లభిస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేయకుండా, కార్యకర్తలకు దూరంగా ఉండే నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఎమ్మెల్యే, నాయకుడు తమ సొంత బూత్‌లో పార్టీని బలోపేతం చేసే బాధ్యత తీసుకోవాలని, అప్పుడే క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులు అవగతమవుతాయని సూచించారు. కుప్పంలో తాను కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తానని ఉదహరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "వైసీపీ ఓ ఫేక్ పార్టీ" అని వ్యాఖ్యానించిన ఆయన, వివేకానందరెడ్డి హత్య కేసును తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణిస్తే, ఆ ఘటనపైనా ప్రభుత్వంపై బురద జల్లారని అన్నారు. సొంత మీడియా ఉందని తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.బూతు రాజకీయాలకు స్వస్తి పలికేందుకే ప్రజలు తమకు అధికారం ఇచ్చారని, తప్పు చేసిన వారిని శిక్షించి తీరుతామని స్పష్టం చేశారు. లిక్కర్, ఇసుక వంటి విధానాల్లో పూర్తి పారదర్శకత పాటిస్తామని, ఎలాంటి మొహమాటాలకు తావుండదని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి సుస్థిర ప్రభుత్వం అత్యవసరమని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. గుజరాత్‌లో బీజేపీ ఐదుసార్లు వరుసగా విజయం సాధించిందని, అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లోనూ టీడీపీ సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగాలని ఆకాంక్షించారు. 2019 ఎన్నికల్లో గెలిచి ఉంటే అమరావతి రాజధాని పూర్తయ్యేదని, గత ప్రభుత్వ పాలనలో నిలకడ లోపించడం వల్లే రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిన్నాయని అభిప్రాయపడ్డారు. తాను తీసుకునే ప్రతి నిర్ణయం రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే తీసుకుంటానని తెలిపారు. 2019–24 మధ్య కాలంలో ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకుని, ప్రాణాలకు తెగించి పార్టీ కోసం నిలబడిన కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు కొనియాడారు. వారి కుటుంబాలకు పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు బూత్, యూనిట్, క్లస్టర్ల వారీగా పర్యవేక్షణ ఉంటుందని, నాయకులు, కార్యకర్తలు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. పార్టీ కార్యక్రమాల్లో మహిళలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని, బీసీలే టీడీపీకి వెన్నుముక అని పునరుద్ఘాటించారు. ప్రమాదవశాత్తు మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ టీడీపీయేనని గుర్తుచేశారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్ష ఉండదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. వచ్చే నెల నుంచే 'తల్లికి వందనం', 'అన్నదాత సుఖీభవ', 'మత్స్యకార భరోసా' వంటి పథకాలను అమలు చేయనున్నట్లు ప్రకటించారు. కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# సమస్యల తుఫానులో అన్నమయ్య జిల్లా

- అన్నమయ్య ప్రాజెక్టు వెంటనే మొదలుపెట్టాలి.
- పంచాయతీరాజ్.. జల జీవన్ మిషన్ ద్వారా తాగునీరు

అందించాలి : డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్

సూర్య – రాయచోటి టౌన్



అన్నమయ్య జిల్లా సమస్యల తుఫానులో కొట్టుమిట్టాడుతోందని, అన్నమయ్య ప్రాజెక్టు వెంటనే మొదలుపెట్టాలని, పంచాయతీరాజ్.. జల జీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందించాలని, డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్ డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల భాస్కర్ సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి ఆరు సంవత్సరాలు అవుతున్నా గత వైసిపి ప్రభుత్వం కానీ ప్రస్తుత కూటమి జల వనరుల శాఖ మంత్రి నిమ్మల -డ్రామా-నాయుడు గానీ పట్టించుకోలేదని అన్నారు. ప్రజలకు మేలు చేసే ఉద్దేశం ఉంటే వెంటనే ప్రాజెక్టు పనులు చేపట్టాలని కోరారు. రాయచోటి పించా రహదారి, రాయచోటి వేంపల్లి రహదారి, రాయచోటి గాలివీడు రహదారి పూర్తి కాలేదని రహదారులు గుంతల మయంగా వుందని, నిత్యం ప్రజలు ఆక్సిడెంట్లలో కాళ్లు చేతులు ప్రాణాల సైతం పోగొట్టుకుంటున్నా పట్టించుకోలేని ధీనదశలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ వుందని మండిపడ్డారు. జలజీవన్ మిషన్ ద్వారా రాయచోటి ప్రాంత పరిసరాలకు తాగునీటిని అందించేందుకు కావలసిన నిధులు కేంద్రం వద్ద వున్నా సద్వినియోగం చేసుకోలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఉందని ఆయన ఎద్దేవా చేశారు, అస్తవ్యస్తంగా ఉన్న రాయచోటి మున్సిపాలిటీని ఇప్పటికైనా సంబంధిత శాఖా మంత్రి ఆదేశించి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ జిల్లా చీఫ్ సెక్రెటరీ అమీర్ భాష, పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గిరిబాబు, ఖదీర్, దర్బార్, రాయచోటి చెన్నక్రిష్ణ, జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాదర్ ఖాన్, హాఫిజుల్లా, రమణమ్మ, కార్యదర్శి రియాజ్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలతోనే అంటరానితనం నిర్మూలన

## - జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

సూర్య క్రైమ్ – కడప



అంబేద్కర్ ఆశయాలతోనే అంటరానితనం నిర్మూలన అని, సమాజంలో అంటరానితనం నిర్మూలనకు అక్షరమనే ఆయుధాన్ని ఎక్కు పెట్టిన దార్శనికుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు పూలమాల వేసి, పుష్పగుచ్ఛాలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో అంటరానితనం నిర్మూలనకు అక్షరమనే ఆయుధాన్ని ఎక్కు పెట్టిన దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని, నిరుపేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆలోచనలు రాబోయే తరాలకు కూడా మార్గదర్శకమని, వారిని గుర్తు చేసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని, స్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న ఇండియాలోని అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకొనేందుకు వీలుగా అంబేద్కర్ రాజ్యంగాన్ని రూపొందించారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా చేసుకొని విధుల్లో పునరంకితం అవుదామని ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పి.రాజారమేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు, వి.జె.రామకృష్ణ, యం.పెద్దయ్య, ఆర్ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు.

# ప్రసాద్ బాబు ను కలిసిన నాయి బ్రహ్మణ సంఘం నేతలు

సూర్య – రాయచోటి టౌన్



రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో సోమవారం రాయచోటి నాయి బ్రహ్మణ సంఘం నాయకులు రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబును మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి ఘజమాల వేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాస్కర్,మహేష్, నాగభూషణం, రూపేష్, డిటిడిసి వెంకటేష్, ఈశ్వరయ్య, రమణ, మల్లికార్జున, నవీన్, వెంకటేష్, రామాంజి, తులసి, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ బాటలో పయనిద్దాం - సమ సమాజ స్థాపనకు కృషి చేద్దాం

## - రాజంపేట పార్లమెంటు జనసేన ఇన్ ఛార్జి యల్లటూరు శ్రీనివాసరాజు

సూర్య – రాజంపేట అర్బన్



అంబేద్కర్ బాటలో పయనించి సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని, రాజంపేట పార్లమెంటు జనసేన ఇన్ ఛార్జి యల్లటూరు శ్రీనివాసరాజు పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయము (యల్లటూరు భవన్) లో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేసిన బాటలో పయనించి సమ సమాజ స్థాపనకు కృషి చేద్దామని శ్రీనివాసరాజు తెలిపారు. యల్లటూరు ఆదేశాల మేరకు జనసేన పార్టీ కార్యాలయములో జనసేన నాయకులు, జనసైనికులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెడకాల సుధాకర్ రాయల్, జనసేన పార్టీ మండల నాయకులు కోలాటం హరికృష్ణ, బండ్ల నాగరాజ, ముత్యాల చలపతి, నారదాసు రామచంద్ర, మౌల,శివ శంకర్ రాజు,సారా రాజేష్, సుబ్బయ్య, రామాంజి, ఫారుఖ్ బాష, ప్రవీణ్, నాగేంద్ర, యెద్దల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మార్గం ఆదర్శనీయం

## - మంత్రి లోకేష్

సూర్య – మంగళగిరి



రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఘన నివాళులర్పించారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని, భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి

## - జెసి ఆదర్శ రాజేంద్రన్

### - సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

సూర్య – రాయచోటి టౌన్




భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక సాయి శుభ కళ్యాణ మండపంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత మాండవ్య నది బ్రిడ్జి మీద ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన రావు, ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జయప్రకాష్, ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు తదితరులు బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

# సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం

## - సీఎంఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీలో లక్ష్మీప్రసాద్ రెడ్డి

సూర్య – రారాయచోటి



సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరమని మంత్రి సోదరుడు లక్ష్మీప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టీడీపీ యువనేత డాక్టర్ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" పలువురు బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తున్నదన్నారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని పక్కనపెట్టి ప్రజలను ఏ రకంగా పీడించిందో మనందరం చూసామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు డబ్బులను అందజేసి వారికి ఆపదలో అండగా నిలుస్తున్నారన్నారు.

# సీతారాముల కల్యాణోత్సవంలో లక్ష్మీప్రసాద్ రెడ్డి

సూర్య – రాయచోటి టౌన్



రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సోమవారం, రాయచోటి టౌన్, కొత్తపేటలో శివ రామాలయంలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మండపానికి చేరుకున్న ముఖ్య అతిథులకు ఆలయ అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్ రిపబ్లిషన్ యూత్ ప్రెసిడెంట్ కొలకులపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

సూర్య ప్రతినిధి నందిగామ:

స్థానిక నందిగామ గాంధీ సెంటర్ లో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు అంబేద్కర్ 134వ, జయంతి వేడుకలు ఘనంగా అన్నదాన కార్యక్రమం జరిగాయి. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి దిక్సూచి అని, వివక్షకు గురైన అణగారిన వర్గాలను ఉన్నత స్థితిలో నిలిపిన మహోన్నత శక్తి అని అన్నారు అంబేద్కర్ , ఒక జాతికి వర్గానికి చెందిన వ్యక్తి కాదని, అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ సామాజిక న్యాయంతో సామాజిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడం కోసం ఆయన రాజ్యాంగం రాశారని ఆయన తెలిపారు సామాజిక,ఆర్థిక వ్యత్యాసాలు లేని సమసమాజన్ని ఆయన కోరుకున్నారని,పేద వర్గాలకు వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాజ్యాధికారం లో వాటా దక్కినప్పుడే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని భావించారనీ ఆ యన ఆశించిన విధంగా రాజ్యాధికారాన్ని దక్కించుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు కృషిచేయాలనీ ఆయన కోరారు ... ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు...

## వైసిపి అధ్వర్యంలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

సూర్య – శ్రీకాళహస్తిటౌన్

శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి వైసిపి నాయకులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దళిత నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత నాయకుడు కలిసి జయంతి వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. అంబేద్కర్ ఆశయాలు ఎలా ఉన్నాయంటే అన్ని కులాలు అన్ని మతాలు చూడాలని అంబేద్కర్ ఆశయాలు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో ఉపముఖ్యమంత్రి స్థానాలు ఎంతమందికి ఇచ్చారు తెలియదు ఎస్సీలు కి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదనేసి తెలియజేశారు. గత ప్రభుత్వంలో దళితులకు లకు వైయస్ జగన్మోహన్ రెడ్డి తగిన గుర్తింపు ఉండే విధంగా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు చెంగయ్య,శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి,చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,తిరుపతి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కృష్ణయ్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పటాన్ ఫరీద్,నియోజవర్గ యువత అధ్యక్షులు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ కంఠ ఉదయ్ కుమార్,కొల్లూరు హరినాథ్



నాయుడు,ఆర్మార్డ్ ముత్తు,కామి వెంకటేశ్వర్లు, పసల సురేష్,పీఎం చంద్ర,బాలిశెట్టి విజయ్ శేఖర్,పులి రామచంద్రయ్య, పూడి రవి,ఫజల్,ఆరిఫ్, శివ కుమార్ యాదవ్, బాబు, ఆర్మార్డ్ శేఖర్, రామచంద్రయ్య,కమలాకర్, సునీత సింగ్, షర్మిల ఠాగూర్,ఆటో యూనియన్ సురేష్,గంగయ్య,చల్లా జయరామయ్య,వెంకటేశ్వర్లు నాయుడు,అప్పిని సుధాకర్, చింతా రాజేంద్ర,ముని కృష్ణ రెడ్డి, రంగయ్యా, నారాయణ, జీవీకే రెడ్డి, జయకృష్ణ రెడ్డి,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంటరానితనం పై అలు పెరుగని సమరం అంబేద్కర్

సూర్య – గూడూరు



దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయింది. అంబేద్కర్ జయంతి ఇవాళ.. ఈ సందర్భంగా ఆయనకు యావత్ భారతావని నివాళులు అర్పిస్తోంది. డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్.. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంత కాలం పదిలంగా ఉంటుంది. అంటరానితనం పై ఆయన పూరించిన సమర శంఖం నేటికీ ఆగ్రహ జ్వాలలు పెల్లుబుకుతూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన. కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపు మాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోయింది. చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవి. నేడు ఏప్రిల్ 14 ఆ మహానుభావుడి జయంతి. ఈ సందర్భంగా ఆయనకు యావత్ భారతావని నివాళులు అర్పిస్తోంది. అంటరానితనం, అస్పృశ్యతను శిక్షార్హమైన నేరంగా చేశారు. అంతేకాదు ఆర్థికవేత్తగా కూడా ఎంతో గొప్పగా పేరు సంపాదించారు. పారిశ్రామికీకరణ, వ్యవసాయాభివృద్ధి దేశానికి ఊతమిస్తాయని బలంగా నమ్మారు. అంబేద్కర్ పార్లమెంట్ సభ్యుడిగా ఎంపికైన తర్వాత వారసత్వ, వివాహ చట్టాలలో లింగ సమానత్వాన్ని వివరించడానికి ప్రయత్నించిన హిందూ కోడ్ బిల్లు ముసాయిదాను పార్లమెంటులో నిలిపివేయడంతో.. 1951లో తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. తర్వాత అంబేద్కర్ తన జీవితంలోని ముఖ్యాంశాలను తన ఆత్మకథ 'వెయిటింగ్ ఫర్ ఏ వీసా'లో రాసుకున్నారు. అంబేద్కర్ తీవ్రమైన మధుమేహం వ్యాధితో బాధపడుతూ 1954లో డిసెంబర్ 6న తన ఇంట్లోనే కన్నుమూశారు...

## రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ బాటలో నడుద్దాం

### - ఎమ్మెల్యే బొజ్జల సుధీర్, కోలా ఆనంద్

సూర్య – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కోలాహలంగా శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులుతో కలసి ఆయనకు ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ ఏడాది 134వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుడి సేవలను స్మరించుకునేందుకు, ఘన నివాళులు అర్పించేందుకు యావత్ భారతదేశం ఎన్డీయే కూటమి అధినేతలు ప్రజలు సిద్ధమయ్యారని సుధీర్ రెడ్డి. బీజేపీ నేత కోలా ఆనంద్ వ్యాఖ్యనించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి అపురూపమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు కలసి మాట్లాడుతూ.. డాక్టరు బీ.ఆర్. అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడని భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రముఖ పాత్ర నిర్వహించారని, ఆయన అందించిన రాజ్యాంగ అంశాలతో అణగారిన వర్గాల అభ్యుదయ ప్రయత్నాలు భాగమే భారతదేశాన్ని 2047కి ప్రపంచంలో అత్యంత శక్తవంతమైన దేశంగా అవతరించే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని తెలిపారు. అందరూ ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ



కన్వీనర్ కోలా ఆనంద్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, బిజెపి జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు విజయ కుమార్ నాయుడు, మిన్నల రవి రెడ్డి, పేట బాలాజీ, మునిరాజ నాయుడు, ఎస్వీ రమణ, కంఠం రమేష్, గరికపాటి రమేష్ బాబు, కొండేటి గోపాల్, కన్నా వెంకటేశ్వర్లు, మునిరాజ యాదవ్, గదిపాకుల గోపి, సుబ్బయ్య, డిల్లీ, బాలాజీ, ఈశ్వర్ రెడ్డి, వేదం కృష్ణయ్య, ఇమ్మిడిశెట్టి మోహన్, గదిపాకుల యతీష్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, సజ్జ హరీష్, గిరిధర్ సాయి, హుకీం సింగ్, చైతన్య, సిద్ధూ శ్రీనివాస్, నాని, తులసి, పవన్ తదితరులు పాల్గొన్నారు...

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి

### -ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు

సూర్య – తిరుపతి నగరం

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు కోరారు. ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి కె. సంతోష రావు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాల్లో అత్యున్నత రాజ్యాంగంగా నిలిచిందని కొనియాడారు. సమాజంలో వివక్షను నిర్మూలించేందుకు అంబేద్కర్ పోరాటం సాగించారన్నారు. సంస్థ ఉద్యోగులందరూ ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎఫ్ఎసి వై.లక్ష్మీనరసయ్య, పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి, డి.ఎస్. వరకుమార్, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, పి.హెచ్. జానకిరామ్, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, కృష్ణా రెడ్డి, మురళి, సురేంద్ర రావు, శ్రీకాంత్, మురళీ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కార్మికులకు దుస్తుల వితరణ**

ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎపిఎస్ఇబి



ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంస్థ సిఎండి కె. సంతోష రావు చేతుల మీదుగా కార్పొరేట్ కార్యాలయంలో పని చేసే సెక్యూరిటీ గార్డులు, పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి. జయరామ్, కోశాధికారి శంకరయ్య, లైజన్ ఆఫీసర్ పి. మురళి, తిరుపతి సర్కిల్ నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు...

## పారదర్శకంగా టీడీఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్నాం

### - టిడిఆర్ బాండ్లు అందజేసిన కమిషనర్ ఎన్.మౌర్య

సూర్య – తిరుపతి నగరం

నగరంలో ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారికి పారదర్శకంగా టీడీఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టిడిఆర్ మేళాలో అర్హత పొందిన 22 మందికి సోమవారం టిడిఆర్ బాండ్లను కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరిని ఆన్లైన్ చేయించడం కోసం మేళా నిర్వహిస్తున్నామని అన్నారు, 95శాతం ఆన్లైన్ చేశామని, కోర్టు కేసులు, ప్రభుత్వ, టిటిడి భూములు, 22ఏ కింద ఉన్నవి మాత్రమే పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకు ఐదు బాండ్లు ఇచ్చామని, సోమవారం 22 టిడిఆర్ బాండ్లు లబ్దిదారులకు స్వయంగా అందజేశామని అన్నారు. ఖాళీ జాగాలకు లోకాలిటీ వాల్యూ ప్రకారం గుర్తించామని అన్నారు. టిడిఆర్ బాండ్ల కమిటీ సమావేశమై 96 మందికి ప్రీ అప్రూవల్ తీసుకుని అర్హత ఉన్నట్లు గుర్తించామని అన్నారు. వీరందరూ గిఫ్ట్ డీడ్ ఇస్తే తరువాత బాండ్లు అందజేస్తామని అన్నారు.



వీరు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలుగా తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు కూడా ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఆర్.డి, విజయభాస్కర్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డీసీపీ మహా పాత్ర, ఏసీపి లు బాలాజి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు...

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు

### సత్యవేడు టీడీపీ నియోజకవర్గ ఎస్సి ప్రధాన కార్యదర్శి

సూర్య – వరదయ్యపాలెం



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సత్యవేడు నియోజకవర్గ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి పిడుగు చెంగయ్య ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భముగా పిడుగు చెంగయ్య మాట్లాడుతూ.. న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా, రాజ్యాంగ నిర్మాతగా అన్నిటికి మించి సామాజిక సంస్కర్తగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. అంటరానితనం పై అలుపెరగని పోరు చేశారాయన. దళితులు, గిరిజనులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత కృషి చేసిన మహనీయుడాయన. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కృషిని స్మరించుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనగారినా వర్గాలకు దేవుడు లాంటివాడని ప్రతి ఏటా ఆయన్ని పూజించుకుంటామని తెలిపారు...

## సీతారాముల పారువేట ఉత్సవం


సూర్య – తొట్టంబేడు



గురవ్వ నాయుడు కండ్రిగ గ్రామంలోని సీతారాములు పారువేటి ఉత్సాహం నిర్వహించారు. ఈ ఉత్సవానికి ఉభయ దారులు పూజారి వెంకటయ్య, మెరిమి వెంకటసుబ్బయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మెరిమి సుబ్బయ్య, మెరిమి గంగయ్య. మెరిమి సుదీర్, మెరిమీ వెంకటేష, సింగమాల వెంకటాద్రి.వల్లూరు లోకనాథం. ఆనంద్. మెరిమి మని. మురళి. గుడ్ల వెంకటసుబ్బయ్య. జాయి కిష్టయ్య జాయి సుబ్రహ్మణ్యం గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ కు ఘన నివాళులు

సూర్య – గూడూరు టౌన్



తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గూడూరు పాత బస్టాండ్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద గూడూరు పట్టణాధ్యక్షుడు గుంటుమడుగు రాజు, ఆధ్వర్యంలో అలాగే నియోజకవర్గ ఇన్చార్జి సుబ్రమణ్యం, ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా బిఎస్పి సీనియర్ నాయకుడు భాస్కర్ గౌడ్, ఆధ్వర్యంలో అంబేద్కర్ కి ఘన నివాళులర్పించారు, భారతదేశంలో అంబేద్కర్ జన్మదిన రోజు బహుజన సమాజు పార్టీ స్థాపించారు. కాబట్టే బహుజనుల ఆలోచన విధానాన్ని, అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలోకి చేసే పార్టీ బిఎస్పీ మాత్రమే అని భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరటి పండ్లు తోపుడు బండ్ల యూనియన్ నాయకులు పాల్గొన్నారు...



డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు రామంతాపూర్ రాజేంద్రనగర్ కాలనీ లో, రామంతపూర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత ఉద్యమ నాయకులు వేముల చిన్న, రుద్రాల నరసింహ, ప్రవీణ్, మాణిక్యం, బద్రి, శ్రీనివాస్, యాదగిరి, వినీల్, గగన్, సాయి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వేముల చిన్న మాట్లాడుతూ డా.బీ.ర్.బాబా సాహెబ్ భారత దేశంలో ప్రతి ఒకరికి సమాన హక్కు కల్పించారు, ఆ మహనీయుడు చేసిన సేవలు త్యాగాలు స్మరించుకుంటూ ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ జీవోను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

–సూర్యప్రతినిధి ఉప్పల్

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పంపిణీ**

సూర్య – శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల అనంతరం సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మొత్తం 46 మందికి రూ.52,72,669లను చెక్కుల రూపంలో అందించారు. వైద్య ఖర్చులకు సంబంధించి సీఎం సహాయ నిధి ద్వారా చెక్కుల అందుకున్న లబ్దిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా రంజక పాలన అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. ఆయన సారధ్యంలో తామంతా ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.



## అంగరంగ వైభవంగా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### - మహాజన టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జడ చలపతి

సూర్య – చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం ఆరూరు గ్రామంలోని జెట్పిపిహెచ్ హై స్కూల్ లో హిందీ మాస్టర్ గా వ్యవహరిస్తున్న జడ చలపతి తిరుపతి పట్టణంలో ఎస్వీ యూనివర్సిటీ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ముఖ్య అతిథిగా మహాజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చేమూరు మస్తాన్, జిల్లా అధ్యక్షులు పర్రి వీర రాఘవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి జడ చలపతి, పలువురు సభ్యులు కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాజన టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జడ చలపతి మాట్లాడుతూ.. ఈ ఏడాది 134వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుడి సేవలను స్మరించుకునేందుకు, ఘన నివాళులు అర్పించేందుకు యావత్ భారతదేశ ప్రజలు సిద్ధమయ్యారని వ్యాఖ్యనించారు, దేశ నడవడిక, సమానత సుస్థిర అభివృద్ధి, నైతిక, ఆర్థిక అభివృద్ధి రాజ్యాంగం ప్రకారమే సాధ్యపడ్డాయన్నారు. ప్రపంచంలోనే ప్రజాస్వామ్య, దృఢమైన, అతి పెద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. మన భారతదేశం పట్ల, దేశ ప్రజల పట్ల వారు ఆలోచించిన సుఆలోచన వల్లే ఈనాడు మనం అందరం సుఖ సంతోషాలతో బతుకగలుగుతున్నామన్నారు. దేశానికి అపురూపమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ఇరువురు కలసి మాట్లాడుతూ.. అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడని భారత రాజ్యాంగ నిర్మాణంలో ప్రముఖపాత్ర నిర్వహించారని, ఆయన భారతీయ రాజకీయవేత్త, సంఘ సంస్కర్త అయిన అంబేద్కర్ జ్ఞాపకార్థంగా, ఆయన జన్మదినం అయిన ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి జరుపుకుంటున్నామని సందర్భంగా మహాజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చేమూరు మస్తాన్ తెలిపారు. నేటి యువత కూడా అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ఆయన కన్న కలలు కొనసాగించాలనే ఉద్దేశ్యంతోనే యావత్ భారత దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరుగుతున్నయాని ఉద్ఘాటించారు. అనేక కులాలతో, వివక్షతలతో అంటరానితనంతో నిండి ఉన్న భారతదేశం సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే కుల వ్యవస్థ పోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన విజీవితాంతం పోరాడారని సామాజిక రుగ్మతల పై తిరుగుబాటు చేశారని పూలమాలలు అర్పిస్తూ అంబేద్కర్ ఆశయాలు కొనసాగించడమే అంబేద్కర్ కు నిజమైనా వారసులు అని అన్నారు. అందరూ ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మహాజన టీచర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# అంబేద్కర్‌కు ఘన నివాళి అర్పించిన జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి రమేష్

**సూర్య ప్రతినిధి కంచికచర్ల :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎందరికో స్ఫూర్తిదాయకమని కంచికచర్ల జడ్పిటిసి వేల్పుల ప్రశాంతి అన్నారు అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆమె నివాసంలో ఆమె భర్త అయినటువంటి వైసీపీ సీనియర్ నాయకులు వేల్పుల రమేష్ తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక దళిత బడుగు బలహీన వర్గాలకే కాక ఈ సమాజానికి దిక్సూచిగా ఆయన రాసిన రాజ్యాంగం నేడు ప్రపంచవ్యాప్తంగా ఆయన చేసిన సేవలను కొనియాడుతున్నారని అంబేద్కర్ మన దేశానికే గాక ప్రపంచమంతా ఆయనను స్ఫూర్తిగా తీసుకుంటుందని ఆయన అన్నారు ఆయన రాసిన రాజ్యాంగం ద్వారా రాజకీయంలో రిజర్వేషన్లు మహిళా రిజర్వేషన్లు భాగంగా తనకు జడ్పిటిసి పదవి పోటీ చేయటానికి అవకాశం వచ్చిందని నేను ఈ రోజున ఆ మహనీయుడు పుణ్యం వలన జడ్పిటిసిగా ఒక మహిళా ప్రజాప్రతినిధిగా ఉండగలుగుతున్నానని ఆమె అన్నారు ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని వేల్పుల రమేష్ తెలియజేశారు







## ముంబైలోని చైత్య భూమి వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన

### ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**సూర్య ప్రతినిధి, పార్వతీపురం :** పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముంబైలోని చైత్య భూమి వద్ద బాబు సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో కలిసి ఆయన ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ చంద్ర మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా పేరు గాంచిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు మరువరానివన్నారు. బడుగు, బలహీన, అనగారిన వర్గాలకు ఆశాజ్యోతిగా అంబేద్కర్ చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. భారత రాజ్యాంగంలో ఈయన ప్రవేశపెట్టిన సంస్కరణలు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈయన దేశానికి చేసిన సేవను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

## ఎస్సీ వర్గీకరణతోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు

# నిజమైన నివాళి

### మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్



**సూర్య ప్రతినిధి, గుంటూరు :** ఎస్సీ వర్గీకరణతోనే రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నిజమైన నివాళి అని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని లాడ్జి సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి డొక్కా మాణిక్య ప్రసాద్ నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన తోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నిజమైన నివాళిని అర్పించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాత్ర మరువలేనిది, వర్గీకరణ ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి ఘనమైన నివాళులర్పించారు. ముఖ్యంగా గుంటూరు నగరంలో అంబేద్కర్ భవన్ నిర్మాణం నిలిచిపోవడంతో ఆయా సామాజిక వర్గాల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు రాజధాని ప్రాంతమైన గుంటూరు నడిబొడ్డులో విశాలవంతమైన ప్రాంగణంలో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి గత ప్రభుత్వాలు నిధులు మంజూరు చేశాయి అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంబేద్కర్ భవన్ నిర్మాణాన్ని విస్మరించారు భవనాన్ని పూర్తిచేస్తే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు అలాగే అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయటం వల్ల విద్యార్థులకు విజ్ఞానం పెంపొందించు కునేందుకు దోహద పడతాయని వివరించారు నగరంలో గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉల్ఫాల్ కాంపౌండ్ ఎదురుగా ఉన్న ఆర్ డి కార్యాలయ ప్రాంగణంలో గతంలో విజ్ఞాన కేంద్రానికి పనులు ప్రారంభించారు అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ఆనందపేటలో ఉన్న గుర్రం జాషువా సమాధిని స్మారక చిహ్నంగా తీర్చిదిద్దేందుకు గత తెదేపా అధికారంలో ఉన్నప్పుడు నిధులు మంజూరు చేసింది అయితే జగన్ సీఎం అయిన తర్వాత జాషువా విజ్ఞాన కేంద్రం జాషువా స్మారక చిహ్నం అభివృద్ధికి నోచుకోక అధ్వాన్నంగా మారాయి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం విజ్ఞాన కేంద్రాన్ని స్మారక చిహ్నాన్ని అంబేద్కర్ భవన నిర్మాణాన్ని పూర్తిచేసే వినియోగంలోకి తీసుకువస్తే ఆయా వర్గాల ప్రజలకు ఉపయోగపడతాయని తెలిపారు ప్రపంచవ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని ఆనందోత్సవాల నడుమ నిర్వహించడం అభినందనీయమని విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని బడుగు బలహీన వర్గాల వారికి విద్యను చేరువచేసేలా అలాగే హక్కులు పొందేలా రాజ్యాంగంలో పొందుపరిచారని ఆయన రచించిన రాజ్యాంగ ఫలితమే మనం పొందుతున్న ఫలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జన సేవా సమితి నాయకులు చావలి బాలస్వామి, అత్తోట జోసెఫ్, హైకోర్టు న్యాయవాది గడ్డం ఎలీషా, పరంగి సత్యరాజు, దాసరి జాన్ బాబు, కుక్క మల్ల సంజీవరావు, డొక్కా సురేష్, చిలువురు విజయ్, జార్జ్,బీసీ సంఘాల నాయకులు తాడికొండ నరసింహారావు, చాపర్తి గోపి, మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు నల్లపు నీలాంబరం, బత్తుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో ఘనంగా భారతరత్న

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు

**సూర్య ప్రతినిధి, రాజమహేంద్రవరం :** భారత రత్న డా బిఆర్ అంబేద్కర్ నేటి, భవిష్యత్ తరాలకు ఆదర్శం స్ఫూర్తి , ఆయన ఆశయాలు కొనసాగించడం నిజమైన ఆయనకి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుపాటి పురందరేశ్వరి మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ కర్తేకాక మంచి దార్శికుడు, సమ సమాజ స్థాపన కర్తగా నిలిచారని, ఆయన ఆశయాలు ఎందరికో స్ఫూర్తినిస్తున్నాయని ఆమె అన్నారు. మనుషులందరికి సమానత్వం, సమన్యాయం చేయాలని ఉద్దేశంతో రాజ్యాంగాన్ని నిర్మించారని ఆమె అన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ చిన రాముడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి నిర్వహించుకోవడం జరుగుతున్నదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగాగా కుల మతాలు అనే విభాగాలు లేకుండా అందరూ ఒక తాటిపై నడవాలని ఆయన తెలియజేశారు. భారత పౌరులుగా ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని సమర్థులైన నాయకులను ఎన్నుకున్న రోజునే ప్రజాస్వామ్యం కు జీవం పోస్తుందన్నారు. మనిషికి ఎన్ని కష్టనష్టాలు వచ్చినప్పటికీ చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉన్నత చదువులు చదువుకున్న వారే ఉన్నత స్థానంలో నిలుస్తారని అందుకు ప్రతి ఒక్కరు కృషితో శ్రమించాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ నాయకుడు అని ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. ప్రపంచంలో భారతదేశం అగ్రగామిగా నిలబెట్టాలని లక్ష్యంతోనే ఆయన రాజ్యాంగంలో కొన్ని అంశాలను పొందుపరచడం జరిగిందని ఆయన అన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డి నరసింహ కిషోర్ మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు అంబేద్కర్ జయంతిని ఒక పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాలు, ఆదర్శాలు ప్రతి ఒక్కరు పాటించి ఉన్నత స్థానంలో నిలవాలని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం భవిష్యత్తులో ముఖ్యంగా యువత రాజ్యాంగ స్ఫూర్తిని పాటించే విధంగా అడుగులు ముందుకు వేయాలని ఆయన అన్నారు రాజమహేంద్రవరం శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ మరియు 46వ వార్డులోని రాందాస్ నగర్ లలో తన సొంత నిధులు రూ.3 లక్షలతో అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించు కోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈరోజు అటువంటి మహనేయుడిని స్మరించుకుంటున్నామంటే ఆయన రచించిన రాజ్యాంగం యొక్క గొప్పతనమే అన్నారు. భారతదేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛ వాయువులను పిలుస్తూ స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే రాజ్యాంగంలో ఆయన పొందుపరిచిన అంశాలే అధికారం అని ఎందుకు ప్రతి భారతీయుడు ఆయనకు కృతజ్ఞతగా ఉండాలన్నారు. ఇటువంటి మహనీయుల చరిత్ర భావితరాల వారికి కూడా తెలిసే విధంగా మనం తెలియచే చెప్పాల్సిన బాధ్యత మనందరం పై ఉందని ఆయన అన్నారు. కులమత రహిత సమాజాన్ని నిర్మించుకొని అందరూ జీవిస్తున్నారని ఆయన అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటుందని రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పౌరులుగా మనం ఆదర్శంగా తీసుకొని జీవించాలని ఆయన అన్నారు. అంతకు ముందు వై జంక్షన్ నుంచి గోకవరం బస్టాండ్ వరకు నిర్వహించిన ర్యాలినీ జాయింట్ కలెక్టర్, అదనపు ఎస్పీ, ఆర్డీవో తదితరులు ప్రారంభించడం జరిగింది. కళాశాలల, పాఠశాలల, వసతి గృహాల విద్యార్థులతో, స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్, అదనపు ఎస్పీ మురళీకృష్ణ , జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్ ఎస్ శోభారాణి, ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, అదనపు కమిషనర్ పి వి రామలింగేశ్వర రావు, మాల కార్పొరేషన్ డైరెక్టర్ మద్దా మణి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, ఎస్సీ ,ఎస్టీ, బిసి సంఘాల నాయకులు, ప్రతినిధులు రాష్ట్ర నాయకులు తాళ్లూరి బాబు రాజేంద్ర ప్రసాద్, స్థానిక నాయకులు కోరుకొండ చిరంజీవి, దారా యేసు రత్నం, జంగం సుబ్బారావు, అద్దాల కుమార్ బాబు, కే కే సంజీవ్ రావు, డా కె. కల్యాణ్, డా. ఝాన్సీ, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, సంఘ నాయకులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి



**సూర్య ప్రతినిది, నందిగామ :** ప్రపంచ మేధావి, భారతరత్న, సామాజిక, ఆర్థిక,రాజకీయలలో నూతన అధ్యాయానికి నాంది, భావితరాల భవిష్యత్తుకు పునాది, మార్గదర్శకులు, భారత రాజ్యాంగ రచనా సంఘం అధ్యక్షులు, మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి డాక్టర్ BR అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా నందిగామ బార్ అసోసియేషన్ హాల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నండ్రు బాబు సాగర్ అధ్యక్షతన జయంతి వేడుకలు గజమాలతో ఘనంగా నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు, ఉపాధ్యక్షులు వరద పోయిన విజయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఉప్పులూరి డేవిడ్ రాజ్, ట్రెజరర్ మాడుగుల స్టాలిన్ బాబు, లైబ్రేరియన్ షేక్ ఆజాద్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చావల సాంబశివరావు, సత్యనారాయణ మూర్తి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కస్తాల శ్రీ చరణ్, దారెల్లి అరుణ్ కుమార్, తాడేపల్లి కాంతారావు, సీనియర్ న్యాయవాదులైన మట్టా ప్రసాద్, కన్నెగంటి జీవరత్నం, నరసింహా రావు, మన్నెం నారాయణరావు, నరసింహారావు, బొందలపాటి రామకృష్ణ, షేక్ కరీముల్లా, దర్శి అర్జున్, నండ్రు శ్రీరామ్మూర్తి, కరిసే వరప్రసాద్,కొమ్మినేని మౌళేశ్వరరావు వేల్పుల స్వామి, షేక్ సైదా, కోటా దేవదాస్, గుర్రాల వెంకటరత్నం, కర్ల నాగభూషణం, చల్లా కోటేశ్వరరావు, గుంజి శ్రీనివాసరావు, దున్న,కోటేశ్వరరావు ,మల్లెపాక శ్రీనివాసరావు,, బెజవాడ గోపి, అప్పాజీ, గోపయ్య స్వామి తదితరులు పాల్గొని మాట్లాడుతూ భారతదేశానికి దిశా దశ ఏర్పాటు చేసి, ప్రజలందరికీ ఓటు హక్కు కల్పించిన ఘనత, ఆయన రచించిన రాజ్యాంగం ప్రకారమే భారత దేశ వ్యవస్థ మనుగడ సాగిస్తుందని, భారత దేశపు చరిత్ర ఉన్నంతవరకు ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని, ఆయనకు ఉన్న పట్టుదల సంకల్పం ప్రపంచ దేశాలు గుర్తించాయని అందుకే ఆయన ప్రపంచ మేధావిఅని కొనిఅడిన్నారు, విద్యా వైద్య అనేక రంగాల్లో సమూలమైన మార్పులు తీసుకురాటానికి ఎంతో కృషి చేసినారని, నేను మీకు ఒక పదునైన ఆయుధం ఇవ్వలేను కానీ, నేను మాత్రం మీకు ఓటు అనే వజ్రాయుధాన్ని మీకు ఇస్తున్నాను దాని ద్వారా మీ భవిష్యత్తు ను నిర్ణయించుకోండి అని దేశ ప్రజలకు ఒక సందేశాన్ని ఇచ్చారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. కావున ఆయన చూపించిన మార్గంలోనే ప్రజలందరూ అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా కొనియాడినారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి గజమాల, పూలు తీసుకువచ్చిన న్యాయవాది కర్ల నాగభూషణమును, అంబేద్కర్ జయంతి సందర్భంగా న్యాయవాది దున్న కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేసినందుకు పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలియపరిచినారు.

## మానవ జాతి గర్వించ తగ్గ మహా నాయకుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్

### రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే

**సూర్య ప్రతినిధి, విజయవాడ :** సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయంతో రాజ్యాంగం రూపొందించడం ద్వారా మానవ జాతి గర్వించ తగ్గ మహా నాయకుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆయన రూపొందించిన రాజ్యాంగం అణగారిన వర్గాల ప్రజల జీవితాలలో వెలుగులు నింపాయని పేదల జీవన ప్రమాణాలు మెరుగు పడ్డాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే అన్నారు. భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి ని పురస్కరించుకుని సోమవారం రవాణా శాఖ కార్యాలయంలో గల డా. బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి కాంతిలాల్ దండే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రవాణా శాఖ ఎస్సీ ఎస్టీ అధికారులు సంఘం ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ జాతి గర్వించతగ్గ మహనీయుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన చట్టాలు సూత్రాలు బడుగు, బలహీన, పేద, నిరుపేద వర్గాల ఉన్నతి స్థితికి చేరుకునేనెందుకు దోహద పడ్డాయి అన్నారు.భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గొప్ప సామాజికవేత్తే కాకుండా ఆర్థికవేత్తగా, న్యాయనిపుణుడిగా దేశానికి సేవలందించారని కొనియాడారు. అదనపు కమిషనర్ రమ్యశ్రీ మాట్లాడుతూ పేదరికం నిర్మూలన చదువుతోనే సాధ్యమవుతుందని యావత్తు ప్రపంచానికి అంబేద్కర్ చాటి చెప్పి ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.





### ఏపీ రవాణా శాఖ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షకార్యదర్శులుగా రామ్‌కుమార్, ప్రవీణ్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా జె.రామ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆర్.ప్రవీణ్ ఎన్నికయ్యారు. విజయవాడ ఎంజీ రోడ్డులోని ఎన్టీఆర్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో సంఘ ఎన్నికలు సోమవారం జరిగాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సి.రాజశేఖర్, సహాక ఎన్నికల అధికారులుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ సీనియర్ ఇనస్ట్రక్టర్ సి.హెచ్.మధుసూదనరావు, సహకార శాఖ సీనియర్ ఇనస్పెక్టర్ ఎస్.సునీల్‌కుమార్ వ్యవహరించారు. సంఘ కోశాధికారిగా జె. ఆశా దేవి, అసోసియేట్ అధ్యక్షులుగా జి.ఎస్. ఎల్ .వి. మంగాదేవి, సర్దార్ మనోహర్‌రాజ్, పి. రమేష్‌బాబు, ఉపాధ్యక్షులుగా కె.వెంకటలక్ష్మి, బి.గోపీనాయక్, కె.సువర్ణకుమారి, పి.మంజుల, కార్యనిర్వాహక కార్యదర్శులుగా బి.చంద్రశేఖర్, కె.శివప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా పి.వెంకటరెడ్డి, కె.జయప్రకాష్, ఎ.వి.ఎన్.నరసింహులు, ప్రతాప్, వి.విజయసారథి ని సభ్యులు ఎన్నుకున్నారు. మూడేళ్ల పాటు వీరు పదవి లో కొనసాగుతారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ జాయింట్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు, డెప్యూటీ కమిషనర్లు జి.సి.రాజారత్నం, ఇ.మీరాప్రసాద్, ఎం.పురేంద్ర, ఎన్టీఆర్ జిల్లా డీటీసీ ఎ.మోహన్, టెక్నికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యదర్శి జగదీష్, ఏపీ రవాణా శాఖ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షకార్యదర్శులు ఆర్.సురేష్(డీటీవో, రాజమండ్రి), డి.ఎస్.ఎస్.నాయక్(ఎంవీఐ, తాడేపల్లిగూడెం), పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు కె.వి.సుబ్బారావు, జె.రాజారావు పాల్గొన్నారు.

Printed and Published owned by Meegada Veerasatya Printed at Surya Publications D.No-60-3-28,Vaishnavi Elite, Road No.5 Bus route, Sunnapu Battila centre, Moghalarajapuram, Vijayawada-520010, AndhraPradesh. and Published from D.No-60-3-28, Road No.5 Bus route, Sunnapu Battila centre, Moghalarajapuram, Vijayawada-520010, RNI Regd No. APTEL/2008/22796, Editor:Meegada Veerasatya, Executive Editor : Kanneganti Sajjanarao, Email Id:Suryatelugudaily7@gmail.com,Ph:9948036048,Vijayawada.